78వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
పాఠకులు, ప్రకటన కర్తలు, హితులు, సన్నిహితులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL
SRIVASTASA ASSOCIATES

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 272 విశాఖపట్నం, 15 ఆగస్టు 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పీఎస్సార్ ఆంజనేయులు, సంజయ్, సునీల్‌కుమార్ సహా 16మందికి ఏపీ డీజీపీ మెమోలు




అమరావతి: ఏపీలో వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారులు రోజూ హెడ్ క్వార్టర్లలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉంటూ అందుబాటులో ఉండని సీనియర్ ఐపీఎస్‌లకు డీజీపీ ద్వారకా తిరుమల రావు మెమోలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉండి హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేనివారికి మెమోలు ఇచ్చారు. ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్న డీజీ ర్యాంకు అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ సహా 16 మంది ఐపీఎస్ అధికారులకు మెమో జారీ అయ్యాయి. వెయిటింగ్ లో సీఐడీ మాజీ చీఫ్ సంజయ్, విజయవాడ మాజీ సీపీ కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి, రఘువీరా రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణ కాంత్ పటేల్, పాలరాజులకు డీజీపీ మెమో జారీ చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు డీజీపీ ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లాలని డీజీపీ స్పష్టం చేశారు.

## ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి: సీఎం చంద్రబాబు



గురువారం భారతదేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనుండగా, ఏపీ సీఎం చంద్రబాబు ప్రజలకు ముందుస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రస్తావించారు.

"మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడడం మనందరి కర్తవ్యం. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును అనుసరించి వరుసగా మూడో ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాం. 'ఇంటింటా జాతీయ జెండా' అనే ఈ కార్యక్రమం మరింత విస్తరించడం ఆనందకర విషయం. మరీ ముఖ్యంగా... మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం జాతీయ జెండా రూపంలో ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణం. రేపు ప్రతి ఇంటిపై, ప్రతి కార్యాలయంపై మన మువ్వన్నెల జాతీయ జెండాను రెపరెపలాడించండి.

అంతేకాదు, జాతీయ జెండాను మీ సోషల్ మీడియా పేజీలలో ప్రొఫైల్ పిక్ గా పెట్టుకోండి. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి, స్ఫూర్తిని నింపుతాయి. అందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వలేం: సుప్రీంకోర్టు



దిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన కేసుల్లో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇప్పట్లో జైలు నుంచి విడుదలయ్యేలా కన్పించట్లేదు. ఈ కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో ఆయన మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అరెస్టుకు వ్యతిరేకంగా కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

మద్యం విధానానికి సంబంధించి జూన్ చివర్లో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ అరెస్టును సవాల్ చేస్తూ తొలుత దిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ ఊరట లభించలేదు. అరెస్టు చట్టబద్ధమేనంటూ ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. దీన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై తాజాగా విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఈ కేసులో సీఎంకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అనంతరం సీబీఐకి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఆగస్టు 23వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు ఈడీ కేసులో ఇప్పటికే సుప్రీంకోర్టు ఆయనకు జులై 12న మధ్యంతర బెయిల్ మంజూరుచేసిన సంగతి తెలిసిందే. కానీ సీబీఐ కేసులో అరెస్టయినందున ఆయన జైలు నుంచి విడుదల కాలేకపోయారు.

## సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఏపీ ప్రభుత్వం పోస్టింగ్



అమరావతి: సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. కేంద్ర డిప్యుటేషన్ నుంచి ఏపీకి తిరిగొచ్చిన ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించింది. పోలీస్ ఆర్గనైజేషన్ ఐజీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌కు బాధ్యతలు చేపట్టాల్సిందిగా ఆదేశాలిచ్చింది. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు వీలుగా ఏపీలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ పనిచేస్తోంది.

అనంతపురం జేసీగా డి.హరితకు ఇచ్చిన పోస్టింగ్‌ను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సాధారణ

(మిగతా 2లో)

## జాతీయ పతాక రూప శిల్పి తెలుగువారు కావడం గర్వకారణం




భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భారత జాతీయ పతాక రూప శిల్పి పింగళి వెంకయ్య కావడం తెలుగు వారందరికి గర్వ కారణం అని భీమిలి ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక స్టూడెంట్ యునైటెడ్ నెట్ వర్క్స్ ఆధ్వర్యంలో విశాఖ సెంట్రల్ పార్క్ వద్ద బుధవారం నిర్వహించిన 25 వేల అడుగుల భారీ జాతీయ పతాక ర్యాలీని ఎం ఎల్ ఏ గంటా ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాక రూప శిల్పి పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలాలను నేటి యువత ఆదర్శం గా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. విద్యార్థుల్లో జాతీయ సమైక్యత భావాలను పెంపొందింపజేసేలా సన్ అధినేత రాజేటి బసవ కృష్ణమూర్తి కృషి చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం, చిక్కాల విజయ్ బాబు, స్టూడెంట్స్ యునైటెడ్ నెట్ వర్క్ అధ్యక్షుడు బసవ కృష్ణమూర్తి, సుంకరి రమణమూర్తి, విశ్రాంత పోలీస్ అధికారి సి.మురళి నాయుడు, సన్ స్కూల్ డైరక్టర్ కైతపల్లి శ్రీనివాస్, బీజేపీ నాయకులు కొప్పుల రాంజీ, రాజగిరి విఠల్, ట్రాఫిక్ ఏసీపీ ఎస్.వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26న జరగాల్సిన యూజీసీ నెట్-2024 పరీక్ష వాయిదా



యూజీసీ నెట్ 2024 ఎగ్జామ్‌కు సంబంధించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఈ నెల (ఆగస్టు) 26న జరగాల్సిన పరీక్షను మరుసటి రోజు (ఆగస్టు27) కు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించింది. ఈ నెల 26న శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ఆ రోజు నిర్వహించాల్సిన పరీక్షను రీషెడ్యూల్ చేసినట్టు వివరించింది. ఇందుకు సంబంధించిన అప్‌డేట్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది.

కాగా యూజీసీ నెట్ పరీక్షలు ఆగస్టు 21 మొదలై సెప్టెంబర్ 4 వరకు కొనసాగనున్నాయి. ఆగస్టు నెలలో 21, 22, 23, 27 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు, షెడ్యూల్‌కు సంబంధించిన ఏమైనా సందేహాలు ఉంటే 011-40759000 లేదా ugcnet@nta.ac.in ఈ-మెయిల్‌ను అభ్యర్థులు సంప్రదించవచ్చునని సూచించింది.

కాగా అధికారిక వెబ్‌సైట్‌లో (ugcnet.nta.ac.in) పరీక్షకు సంబంధించిన 'ఎగ్జామ్ సిటీ స్లిప్'ను విడుదల చేసింది. ఈ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఏ నగరంలో ఎగ్జామ్ రాయాల్సి ఉంటుందో తెలుసుకోవచ్చు.

ఇక, యూజీసీ నెట్ 2024 అడ్మిట్ కార్డ్‌లను టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేయనుంది. అడ్మిట్ కార్డులను దశల వారీగా విడుదల చేసే

(మిగతా 2లో)

## గృహ నిర్మాణాల ప్రగతి భారీగా పెరగాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షల మేరకు జిల్లాలో నిర్మిస్తున్న గృహాల ప్రగతి భారీగా పెరగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గృహ నిర్మాణ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ లేఅవుట్లలో చేపట్టిన గృహ నిర్మాణాలు, వాటి పురోగతిపై బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో గృహ నిర్మాణ శాఖ పీడీ డి.అఖిల, ఇతర అధికారులతో సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన లేఅవుట్ల తాజా పరిస్థితిని ఆయా అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100 రోజుల్లో 71వేల గృహాలు స్టేజ్ అప్డేషన్ జరగాలని ఇప్పటికే ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. ఆ దిశగా జిల్లా స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు గృహ నిర్మాణ శాఖ అధికారులు తీవ్ర కృషి చేయాలని ఆదేశించినప్పటికీ పనుల్లో పురోగతి లేదన్నారు.గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, నీరు, సిబ్బంది కొరత లేదని, అలాగే ఇప్పటివరకు చేపట్టిన పనులకు చెల్లింపులు కూడా జరిగినట్లు వివరించారు. అయినప్పటికీ పనుల్లో పురోగతి కనిపించడం లేదని,ఇకపై ప్రగతి సాధించకుంటే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇచ్చిన లక్ష్యానికి ఇంకా 14 వారాలు సమయం ఉన్నందున ప్రతి వారం 5 వేల గృహాలు స్టేజ్ అప్డేషన్ కావాల్సిందేనని కలెక్టర్ తేల్చి చెప్పారు. గుత్తేదారులకు ఎటువంటి బకాయిలు లేనందున వారితో మాట్లాడి త్వరితగతిన పనులు చేయించాల్సిన బాధ్యత గృహ నిర్మాణ శాఖ అధికారులదేనని అన్నారు. పనిచేయని గుత్తేదారులకు తక్షణమే నోటీసులు జారీచేసి, పనులు ప్రారంభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 100 రోజుల ప్రణాళికతో అందరూ చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు.గృహ నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని, అధికారులు, సిబ్బంది, వర్క్ ఇన్ స్పెక్టర్లు అధిక ప్రాధాన్యత ఇస్తూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఇసుక, సిమెంట్ సరఫరాకు సంబంధించి సంబంధిత అధికారులకు చెబుతానని గృహ నిర్మాణ శాఖ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ డి.అఖిల, ఈఈ సత్య నారాయణ, డీఈలు రామకృష్ణ, సూర్య ప్రకాశ్, సీతారాం, ఏఈ సూర్యప్రకాశ రావు, ఇతర ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముడసర్లోవ చిల్డ్రన్ పార్కు పనుల ఆలస్యంపై జీవిఎంసి కమిషనర్ ఆగ్రహం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 2, 12వ వార్డు ముడసర్లోవ ప్రాంతంలో నిర్మితమవుతున్న చిల్డ్రన్ పార్క్ పనులు ఆలస్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. బుధవారం ఆయన ముడసర్లోవ చిల్డ్రన్ పార్క్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ పర్యటనలో కమిషనర్ ముడసర్లోవ పాత నర్సరీ ప్రాంతంలో చేపట్టిన చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించి, పార్కు నిర్మాణం కోసం మంజూరు చేసిన పనులను ఆలస్యం చేయడంపై ఆరా తీస్తూ, పనులు ఆలస్యం చేయడం వలన సమయం వృధా కావడమే కాకుండా ఆర్థిక నష్టం కూడా జీవీఎంసీ కలుగుతుందని ఇంజినీరింగ్ అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్కులో ప్రస్తుతం ఉన్న చెట్లను తొలగించకుండా నిర్మాణాలు చేపట్టాలని, కొన్నిచోట్ల నిర్మాణాలకు అడ్డంగా ఉన్న చెట్లను మరొక చోటుకు ట్రీ ట్రాన్స్ లోకేషన్ చేయాలన్నారు. పార్కులో ఓపెన్ ఎయిర్ థియేటర్, చిల్డ్రన్ ప్లే ఏరియా,

(మిగతా 2లో)

BHARATEEYA VIDYA KENDRAM
(Affiliated to Vidya Bharathi Akhila Bharatiya Siksha Sansthan, New Delhi)
Visakhapatnam

INVITATION
Cordially invites you to the
"GHOSH THARANG"
(March-past with 500 Ghosh Vadaks)
On



Thursday, the 15th August 2024 at 4:00 p.m.
Venue
Opp. Novotel, Beach Road, Visakhapatnam

Presided by
Prof. G.Nageswara Rao
Chairman, Bharateeya Vidya Kendram

Flag off by
Sri P.Vishnu Kumar Raju
(M.L.A. Visakha North)

Guest of Honour
Sri D.V.Ramana Murthy
(Additional Commissioner, GVMC)

V.R.Satyanarayana
Secretary

(మొదటి పేజీ తరువాయిలు)

## సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఏపీ ప్రభుత్వం పోస్టింగ్

పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆమెను ఆదేశించింది. ఆమెకు పోస్టింగ్ ఇస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది.

## ఈ నెల 26న జరగాల్సిన యూజీసీ నెట్-2024 పరీక్ష వాయిదా

అవకాశాలున్నాయి. పరీక్షల ప్రారంభానికి 10 రోజుల ముందు అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అందుబాటులో ఉంచనుంది. అభ్యర్థులు తదుపరి అప్‌డేట్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ను చెక్ చేస్తూ ఉండాలి.

## ముడసర్లోవ చిల్డ్రన్ పార్కు పనుల ఆలస్యంపై జివిఎంసి కమిషనర్ ఆగ్రహం

వాకింగ్ ట్రాక్, 15 సంవత్సరాల పిల్లల వరకు కావలసిన అన్ని ఆట పరికరాలు, టాయిలెట్లు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ముడుసర్లోవ ప్రాంతంలో పిల్లల కోసం ప్రత్యేకంగా కల్పిస్తున్న సుమారు 7 ఎకరాల గల ఈ స్థలంలో పార్కును అందంగా తీర్చిదిద్ది, అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజుకు కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, 2వ జోనల్ కమిషనర్ శైలజ వల్లి, కార్యనిర్వాహక ఇంజినీరు శాంతిరాజ్, సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎస్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుదారుల్ని ఇబ్బందులకు గురి చేయడం తగదు

## 19లోగా సమాచారం ఇవ్వాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖకు ఆర్టీఐ కమిషన్ ఆదేశాలు రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ దరఖాస్తుదారునికి గడువులోగా పూర్తి సమాచారాన్ని ఇవ్వకుండా ఉద్దేశ పూర్వకంగా జాప్యం చేయడం పట్ల రాష్ట్ర సమాచార కమిషన్ (ఆర్టీఐ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దరఖాస్తు దారుల్ని ఇబ్బందులకు గురి చేయడం తగదంటూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ఆర్.మహబూబ్ బాష రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ... ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ 2019 ఏప్రిల్ 1 నుంచి సమాచారం ఇచ్చు తేదీ వరకు జారీ చేసిన ప్రకటనలు, ప్రసార మాధ్యమాల పేర్లు (ప్రింట్, ఎలక్ట్రానిక్ మొదల గునవి), ప్రకటనల విలువ, ఆర్‌వోలు, చెల్లింపులు, బకాయిల వివరాలు, ప్రసార మాధ్యమాల ఎంపానల్‌మెంట్ నియమావళి కోసం9 2022 నవంబర్ 16న రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖకు దరఖాస్తు చేశారు. అయితే అధికారులు ఆర్టీఐ సెక్షన్ 6 (1), 19 (1) దరఖాస్తులకు పూర్తి స్థాయిలో స్పందించ లేదు. దీంతో రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆయన ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో అప్పీలు (నెం.8924/ ఎస్‌సీఐసీ-ఆర్ఎంబి/ 2023)ను రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ఆర్. మహబూబ్ బాష వర్చువల్ విధానంలో విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారు కోరిన పూర్తి సమా చారాన్ని వచ్చే నెల 19లోగా అందజేయాలని, అంతవరకు అప్పీలును ముగించేది లేదని ఖరాఖండిగా స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల రీత్యా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా జాప్యం చేయడం తగదన్నారు. రికార్డుల తనిఖీకి ఆహ్వానించి మళ్లీ వాయిదాలు వేస్తూ దరఖాస్తు దారుని ఇబ్బందికి గురిచేయడం సమంజసంకాదన్నారు. విచారణలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు, ఆర్టీఐ పునర్విచారణాధికారి పోతల కిరణ్‌కుమార్, ప్రజా సమాచార అధికారి బి. పూర్ణ చంద్ర రావు, అప్పీలుదారు కాండ్రేగుల వెంకటరమణ పాల్గొన్నారు.

గురువారం 15 -08-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
శ్రావణ మాసం
పంచాంగం
తిథి : శు. ఏకాదశి తె. 05.42
నక్షత్రం : జ్యేష్ఠ ఉ. 09.58
వర్జ్యం : లేదు

## సెయింట్ జోసెఫ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈరోజు సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ ప్రారంభించగా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ కె.మాణిక్య కుమారి ర్యాలీని కొనసాగించారు.

విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ షైజీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో స్వాతంత్ర్యమే ప్రధాన సారమని, స్వేచ్ఛా భారతాన్ని సాధించేందుకు త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులందరికీ మనం ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. భావి పౌరులుగా, యువ తరం అకడమిక్ ఎక్సలెన్స్, టెక్నాలజీ మరియు ఆవిష్కరణల ద్వారా భారతదేశం గర్వపడేలా చేయాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో సుమారు 100 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీలో విద్యార్థులు త్రివర్ణ పతాకాలు పట్టుకుని దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధులు, స్వేచ్ఛా భారతదేశం, దేశ పౌరులకు స్వేచ్ఛ యొక్క ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ బాబు, అధ్యాపకులు శ్రీమతి ప్రమీల, డాక్టర్ టోనియా, కార్యాలయ సిబ్బంది రాజేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థలలో ఫీజు రాయితీ కల్పించాలి

## ఏపీయూడబ్ల్యూజే కలెక్టర్‌కు వినతి





అనకాపల్లి (విశాఖ సమాచారం)జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయకృష్ణన్‌ను ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగి నాయుడు, ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లపు వెంకటరమణాజి , అనకాపల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి చాగంటి అవతారం (అవ్వ) బుధవారం కలసి ఆమెకు తమ న్యాయమైన కోరికల వినతి పత్రాన్ని అందజేశారు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కలెక్టర్‌తో మాట్లాడుతూ అర్హులైన పాత్రికేయులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని. జిల్లా కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే భవనానికి నిధులు మంజూరీతో పాటు ఐదు సెంట్ల స్థలం కేటాయించాలని విన్నవించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

అనంతరం జిల్లా ఎస్పీ దీపికను జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఏపీయూ డబ్ల్యు జే జిల్లా ప్రతినిధుల బృందం కలిసింది.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జిల్లాలో బుధవారం ఘనంగా జరిగింది. ప్రతి పౌరునిలో దేశభక్తి భావాన్ని రగిలించి దేశ సమగ్రతను పెంపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఎస్. శోబిక పిలుపునిచ్చారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్ సి ఎం స్కూల్ సముదాయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు హర్ ఘర్ తరంగ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులతో సాగిన చైతన్య ర్యాలీని జాయింట్ కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌరునిగా దేశ సమగ్రతను, జాతీయ సమైక్యతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. దేశ సమగ్రతను సామరస్యాన్ని, జాతీయ పతాకం యొక్క ప్రాముఖ్యతను మరింత పెంపొందించేందుకు హర్ ఘర్ తరంగ మహోన్నతమైన కార్యక్రమమని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవిత గాధను మననం చేసుకొని దేశాభివృద్ధికి యువత పునరంకితం కావాలని పునరుద్ఘాటించారు. ప్రతి భారతీయునిలో దేశభక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించడం జరుగు తోందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, యువత భాగస్వామ్యులు కావాలని దేశ సమగ్రతను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమములో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని, దేశభక్తి పెంపొందించాలని ఆమె పిలుపు నిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులను, వారి నిస్వార్థ సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమలత, జిల్లా విద్యా శాఖ అధికారి జి. పగడాలమ్మ, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశా లలు, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాలపై దృష్టి సారించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గ్రామపంచాయతీలో ఉండే చెత్త సంపద కేంద్రాలను అభివృద్ధి చేసి గ్రామాల్లో పారిశుధ్యం తొలగించే చర్యలను చేపట్టడంలో సర్పంచులు కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. బుధవారం పార్వతీపురం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సర్పంచులకు కార్యదర్శులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్త తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నగ్రీన్ అంబాసిడర్ల గౌరవ వేతనాలు స్వచ్ఛభారత్ నుండి నేరుగా ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. గ్రామాల్లో ఆరోగ్యం కాపాడేందుకు సర్పంచులు కార్యదర్శులు భాగస్వామ్యంతో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ , ఎంపీడీవో , టిడిపి నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# బాక్సింగ్ పోటీల విజేతకు సన్ స్కూల్ ఆర్థిక సహాయం

### "విశాఖ సమాచారమ్ వార్తకు స్పందన"



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలో పతకం సాధించి అంతర్జాతీయ పోటీలకు హాజరు కానున్న ఓ విద్యార్థినికి స్థానిక సన్ స్కూల్ యాజమాన్యం ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకొన్నారు. మంగళవారం విశాఖ సమాచారమ్‌లో ప్రచురించిన వార్తకు స్పందిస్తూ బ్యాంక్ కోలనీ వద్ద గల సన్ స్కూల్ కార్యాలయం లో బుధవారం జరిగిన కార్యక్రమం లో భీమిలి మండలం చిప్పాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యను అభ్యసిస్తున్న(జాతీయ బాక్సింగ్ పతక విజేత) కొసన ఆదిలక్ష్మి కి సన్ స్కూల్ అధినేత కైతపల్లి శ్రీనివాస్ 10 వేల రూపాయిలను ఆర్థిక సహాయం చేసి తన ఉదారత ను చాటుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 2నుండి 4 వరకు హర్యానా రాష్ట్రం రోహ్తక్‌లో భారత్ బాక్సింగ్ ఫెడరేషన్ అధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి పోటీలో పాల్గొని కాంశ్య పతకం సాధించినకొసన ఆదిలక్ష్మి సెప్టెంబర్ నెలలో నేపాల్ లో జరగనున్న అంతర్జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలో పాల్గొన నున్నది. బాలిక తండ్రి గతించడం తో తల్లి చిప్పాడ లోనే చిన్న టీ దుకాణం నడుపుతూ కుటుంబ పోషణ చేస్తున్నది. ప్రతిభ గల విద్యార్థిని అంతర్జాతీయ పోటీలకు వెళ్ళడానికి ఆర్థిక పరిస్థితి అడ్డు వస్తున్న విషయం తెలుసుకొని తన కర్తవ్యం గా భావించి బాలికకు 10 వేల రూపాయిలను అందజేసినట్లు ఆయన తెలిపారు.అలాగే పోటీలో కాంశ్య పతకం సాధించిన మరో విద్యార్థిని ఫ్యూచర్ ఇన్నోవా స్కూల్‌లో 7వ తరగతి విద్యను అభ్యసిస్తున్న వి. కుష్మితను ఆయన అభినందించారు. ఆదిలక్ష్మి అంతర్జాతీయ పోటీలో కూడా రాణించి పతకం సాధించి దేశానికి, రాష్ట్రానికి భీమిలి ప్రాంతానికి చరిత్రాత్మక గుర్తింపు తీసుకు రావాలని సన్ స్కూల్ అధినేత కైతపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## బొత్సకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్



పరవాడ, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విశాఖపట్నంలో వారి స్వగృహం నందు బుధవారం రాష్ట్ర సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు కలిసి పూల బొకే అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది వైసీపీ పూర్వ వైభవానికి తొలి విజయం అన్నారు. చట్ట సభల్లో ఆంధ్ర ప్రజల, రాష్ట్ర భవిష్యత్తుపై ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ తన గళం, వాణి వినిపించాలని, పేదల పక్షాన పోరాటం అవసరమని, పేదలకు గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందించడానికి కృషిచేయాలని అన్నారు.

## సరికొత్త టీజర్‌లో నీటిని చీల్చుకుంటూ ప్రయాణించే సామర్థ్యాలను ప్రదర్శించిన సాటిలేని భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (సియువి)-ఎంజి విండ్సర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జేఎస్డబ్ల్యూ MG మోటార్ ఇండియా తమ రాబోయే వాహనం మరియు భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (సియువి)-ఎంజి విండ్సర్ యొక్క కొత్త టీజర్ ను విడుదల చేసింది. వాహనం నీటిని చీల్చుకుంటూ ప్రయాణించగలిగే సామర్థ్యాలను ఇది చూపించింది. ఈ సరికొత్త టీజర్ ఎంజి విండ్సర్ ఇంజనీరింగ్ శ్రేష్టత మరియు భారతదేశపు రోడ్ల పరిస్థితులకు అనుకూలత, విభిన్నమైన భూ ప్రాంతాల కోసం ఇంటిలిజెంట్ సియువిగా దాని స్థానాన్ని సూచించింది.

వర్షాకాలంలో భారతదేశంలో కారు డ్రైవర్లు ఎదుర్కొనే సాధారణ సమస్య వంటి సమస్యాత్మకమైన భూభాగాల్లో టీజర్ ఎంజి విండ్సర్ ఆత్మవిశ్వాసంతో ప్రయాణిస్తుంది. ఎంతో సూక్ష్మంగా రూపొందించబడిన డిజైన్ తో, విండ్సర్ సులభంగా నీటి లోతులను నిర్వహిస్తుంది. ఈ సామర్థ్యం వాహనం యొక్క పెరిగిన గ్రౌండ్ క్లియరెన్స్ తో మరియు CUV భంగిమతో సాధ్యమవుతుంది, అత్యంత సవాలుతో కూడిన భూభాగాల్లో కూడా సాఫీ మరియు సురక్షితమైన డ్రైవ్ ను నిర్ధారిస్తుంది.

ఈ టీజర్ విభాగంలో తొలిసారి సమర్పించిన ఏరో-లౌంజ్ సీట్ల యొక్క ఇటీవలి వెల్లడింపు తరువాత విడుదలైంది. ఇది ఇప్పటికే విభాగంలో సౌకర్యం మరియు విలాసాల కోసం కొత్త ప్రామాణాలను ఏర్పాటు చేసింది. ఈ ఆధునిక ఫీచర్స్ కలయిక ఎంజి విండ్సర్ ను భారతదేశపు వినియోగదారుల కోసం ఎంజి విండ్సర్ ను ఒక ప్రత్యేకమైన ఎంపికగా చేసింది, పనితీరు మరియు ఆచరణీతయలపై ఎలాంటి రాజీ లేకుండా ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకుంది.

విశాఖ సమాచారమ్
గురువారం 15-08-2024

## పాలనలో వాస్తవం

మహారాజు సింహాసనం అధిష్టించి పది సంవత్సరాలు పూర్తి అయింది. దాంతో తన పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవాలనుకున్నాడు. అంగరంగ వైభవంగా సమావేశం ఏర్పాటు చేశాడు. సామంతులు, సైన్యాధికారులు, వ్యాపారస్తులు, కళాకారులు, పుర ప్రముఖులు అందరినీ ఆహ్వానించాడు. మహారాజు వచ్చిన వాళ్లందరినీ చిరునవ్వుతో చూస్తూ 'నా పాలనలో రాజ్యమంతా సుభిక్షంగా ఎలా ఉందో తెలుసుకోవడానికి ఈ సభ ఏర్పాటు చేశాను. బాగుంటే బాగుందనండి. లేదంటే లేదనండి. సరిదిద్దుకోలసిన అంశాలుంటే తెలియచేయండి. రాజ్యం మరింత సుసంపన్నం కావడానికి సలహాలు ఇవ్వండి' అన్నాడు. 'మహారాజా.. మీరు మాకు దేవుడిచ్చిన వరం. ఎన్ని జన్మలైనా మీరే మాకు రాజుగా ఉండాలి' అంటూ నోరువిప్పారు సామంతులు. 'మీ పాలనలో ఎటువంటి తిరుగుబాట్లు లేవు. రాజ్యమంతా ప్రశాంతంగా సుఖసంతోషాలతో నిండుంది' అన్నారు సైన్యాధికారులు.

'వ్యాపారాలు పుష్కలంగా జరుగుతున్నాయి. గల్లాపెట్టెలు గలగలలాడుతున్నాయి. రాజ్యంలో దొరకని వస్తువంటూ లేదు. ఎగుమతులూ పుంజుకుంటున్నాయి' అన్నారు వ్యాపారస్తులు. 'ఎక్కడ చూసినా సభలు, సమావేశాలు, నాటక ప్రదర్శనలు, కవితా పఠనాలు, కొత్త గ్రంథాల ఆవిష్కరణలు, పురస్కారాలు, సన్మానాలతో సందడిగా ఉంది ప్రభూ' పొగిడారు కళాకారులు. ఒక్కొక్క మాటకు రాజు మొహంలో కోటి నక్షత్రాల కాంతులు వెదజల్లసాగాయి. వచ్చిన వారందరికీ రకరకాల ఆహార పదార్థాలతో విందు భోజనం ఏర్పాటు చేసి కానుకలతో సత్కరించి పంపించాడు. ఆ రాత్రి అంతఃపురంలో మహారాణితో మహారాజు 'చూశావా రాణీ.. నా పరిపాలన ఎలా కళకళలాడిపోతున్నదో! ఆకలి కేకలు లేవు, తిరుగుబాట్లు లేవంటూ నింగిని తాకేలా కీర్తిస్తున్నారంతా' అన్నాడు సంబరంగా. రాణి చిరునవ్వుతో 'అలాకాక ఇంకెలా చెబుతారులే మహారాజా మీ వద్ద!' అంది. ఆ మాటల్లో ఏదో వ్యంగ్యం కనబడింది రాజుకు. 'అంటే.. ఆ పొగడ్తలన్నీ కేవలం భయం వల్ల వచ్చినవే అంటావా?' ప్రశ్నించాడు. 'భయం వల్లనే కాకపోవచ్చు. మీతో వారికున్న అవసరాల వల్ల కూడా కావచ్చు. మీ ముందు నిలబడి మీకు వ్యతిరేకంగా మీ కింద పనిచేసే అధికారులెవరైనా నోరు విప్పగలరా? మనసులో మాట చెప్పగలరా? మీరేం చేసినా ఆహా.. ఓహో.. అని ఆకాశానికి ఎత్తేస్తారు తప్ప విమర్శిస్తారా?' అంది.

'అయితే వాళ్ళందరూ నన్నలా ఊరికే పొగుడుతున్నారని నిరూపించగలవా?' అన్నాడు రాజు. 'తప్పకుండా మహారాజా.. మీకు అసలు రాని కళేదైనా ఉంటే చెప్పండి' అంది. మహారాజు కాసేపు ఆలోచించి 'నీకు తెలుసు కదా.. లలితకళల్లో ఎంతోకొంత ప్రావీణ్యం ఉన్న నాకు అసలు రానిది, ఎప్పుడూ ముట్టుకోనిది చిత్రలేఖనం ఒక్కటే అని' అన్నాడు. 'అయితే ఒక పనిచేయండి మహారాజా.. ఒక్కరోజులో చిత్రలేఖనం గురించి తెలుసుకొని మీకు ఎలా తోస్తే అలా రకరకాలుగా చిత్రాలు వేయండి. అవన్నీ ప్రదర్శనకు పెడదాం. ఇప్పుడు పిలిచిన వాళ్లందరినీ అప్పుడూ ఆహ్వానిద్దాం. తెలుస్తుంది ఎవరేమంటారో!' అంది. మహారాజు సరేనని ఒక ప్రముఖ చిత్రకారుని పిలిపించి ఒక రోజంతా చిత్రకళ గురించి తెలుసుకున్నాడు. తర్వాత రోజు నుంచి బొమ్మలు గీయడం మొదలుపెట్టాడు. కుడిచేత్తో కొన్ని, ఎడంచేత్తో కొన్ని, నోటితో పట్టుకొని కొన్ని, వెనక్కి తిరిగి కొన్ని, ఆఖరికి పడుకొని, కూర్చుని, నుంచుని రకరకాలుగా వారం రోజుల్లో వంద చిత్రాలు పూర్తి చేశాడు. వాటన్నింటినీ ప్రదర్శనకు పెట్టాడు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-24-25-WC-02, తేదీ: 07.08.2024
పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్‌లోని సర్వీసు భవనములు, స్టాఫ్ క్వార్టర్లు, కాలనీలు మరియు సర్కులేటింగ్ ఏరియాలలో ఎనర్జీ సామర్థ్యత కల LED లైట్ ఫిట్టింగ్స్ ఏర్పాటు చేయుట.
టెండరు విలువ: ₹34,42,890/-, బిడ్ సెక్యూరిటీ: ₹ 68,900/-, పని పూర్తి చేయు కాలం: 120 రోజులు.
టెండరు ముగింపు తేదీ & సమయం: 05.09.2024న 1330 గంటలు, టెండరు తెరచు తేదీ & సమయం: 05.09.2024న 1600 గంటలు.
ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఎవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.
పై ఇ-టెండర్లు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in.
సీనియర్ డివిజనల్ ఆపరేటింగ్ మేనేజర్, వాల్తేరు
PR-428/P/24-25

## ఈ నెల 22న కోట్ని వీధి మరిడిమాంబ ఉత్సవం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని కోట్ని వీధి లో వెలిసిన శ్రీ మరిడి మాంబ అమ్మవారి పండగ మహోత్సవం ఈనెల 22నఅత్యంత ఘనంగా నిర్వహిస్తామని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కోట్ని పూర్ణచంద్రరావు హరినాథ్ (సిల్క్ ) తెలియజేశారు. బుధవారం రింగ్ రోడ్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ పండగ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పండుగ రోజు గుడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆ సౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో. 84 వార్డు ఇంచార్జ్ మాధేం శెట్టి నీలబాబు, తలారి లక్ష్మీప్రసాద్,కోట్నిరామకృష్ణ ధర్మకర్తలుగా ఇలాపు శ్రీనివాసరావు, నగిరెడ్డి మధు, కోరుకొండ సంతోష్, గొర్లి రవణమ్మ, ఇల్లపు జయశంకర్ , కోట్నిఅయ్యన్న దొర, కోట్ని రాంబాబు. కోట్నిసూరిబాబు డొంక దొరికినాయుడు సాయి, హరి, కొణతాల కృష్ణ, కోట్ని వీధిపంచాయతీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలిలో పాల్గొన్న కలెక్టర్ బాలాజి



మచిలీపట్టణం లో హర్ ఘర్ తిరంగా ర్యాలిలో కలెక్టర్ బాలాజీ ఇతర అధికారులు, తదితరులు

మచిలీపట్నం, (ఆర్ఎన్ఐ): ఎందరో అమర జీవుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం లభించిందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.

జిల్లా పర్యాటక, యువజన సంక్షేమ, క్రీడలు, విద్య శాఖల తోపాటు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మచిలీపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో బుధవారం స్థానిక కోనేరు సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, విద్యార్థులు అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు ఈరోజు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు ఎంతోమంది అమర జీవుల త్యాగాల ఫలితంగా మనకు లభించిన స్వాతంత్రాన్ని మనం కాపాడుకోవాలని, వీరి స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం మనందరిలో దేశభక్తిని పెంపొందిస్తుందని అన్నారు

మచిలీపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, నగరంలో వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు

365 అడుగుల జాతీయ జెండాను చేతపట్టి స్వాతంత్ర ఉద్యమ ఘటనను గుర్తుచేస్తూ దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలంటు, వందేమాతరం నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో శ్రీదేవి, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఝాన్సీ లక్ష్మి, నెహ్రూ యువ కేంద్రం అధికారి సుంకర రాము, జిల్లా యువజన సంక్షేమ అధికారి డి. సుబ్బారావు, ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్, ఎంఈఓ దుర్గాప్రసాద్, తాసిల్దారు కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లెట్స్‌తో భారతదేశ చిత్రపటం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ ఒక ప్రత్యేకమైన బహుమతిని సిద్ధం చేశారు. మిల్లెట్స్‌ను ఉపయోగించి భారతదేశ చిత్రపటాన్ని, స్వతంత్ర పోరాట యోధుల చిత్రాలను ఎంతో సహజ సిద్ధంగా మలిచారు. దాదాపు నెల రోజుల శ్రమించి ఐదు అడుగుల పొడవైన ఈ చిత్రాన్ని ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి తయారు చేశారు. యువతలో దేశభక్తిని, స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని తెలియజేసే విధంగా ఈ చిత్రాన్ని సిద్ధం చేసినట్లు విజయకుమార్ తెలిపారు. కళకు ఒక సామాజిక సందేశాన్ని జోడిస్తూ నిరంతరం విజయ్ కుమార్ ఇటువంటి చిత్రాలను తీర్చిదిద్దడం జరుగుతోంది. గత ఏడాది కాలంలో 200 పైగా మిల్లెట్స్‌తో విభిన్న సందర్భాలకు అనుగుణంగా చిత్రాలను తయారు చేశారు.

## సంపద సృష్టికి ప్రణాళిక ఏది ?

### సూపర్ సిక్స్ పై శ్వేత పత్రం విడుదల చేయాలి : డి.వై.దాస్ డిమాండ్

మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ): రాష్ట్ర ప్రజలు అడగకుండానే ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఎన్ డి ఏ కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాక అదనపు భారాలు మోపేందుకు సిద్ధమయ్యాయనే విమర్శ ప్రజల నుంచి వ్యక్తమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పామర్రు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డివై దాస్ బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

తనప్రకటనలో సూపర్ సిక్స్ హామీల అమలుకు సంపద సృష్టిస్తామని చెప్పిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ఆ ప్రణాళిక రూపకల్పనకు తగిన విధంగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో టిడిపి పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ అమలు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. దీనిపై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం నవరత్నాలు అమలు చేయడానికి రాష్ట్ర సంపదను ,సమయాన్ని దుర్వినియోగం చేసిందన్నారు .ఫలితంగా రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని అందుకు భిన్నంగా పాలన చేస్తారనే నమ్మకంతో రాష్ట్ర ప్రజలు ఎన్ డి ఏ కూటమికి అవకాశం ఇచ్చారన్నారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా రాష్ట్ర అభివృద్ధికినేటి పాలనలో అడుగులు పడడం లేదన్నారు. ప్రజలు అడగకుండానే హామీలు గుప్పించడంతో వాటిని అమలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి కత్తి మీద సాములా మారిందన్నారు. దీంతో ప్రజలపై అదనపు భారాలు మోపే అవకాశాలు మెండుగా కానవస్తున్నాయన్నారు .అందుకు ఊతమిచ్చే విధంగా ప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు తోస్తోందన్నారు. దానిలో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో సైతం రోడ్ల నిర్మాణానికి టోల్గేట్లు ఏర్పాటు చేయాలనే తలంపు ఇందుకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడితే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను చవి చూడడం ఖాయమన్నారు. అధికారం కోసం హామీలు ఇవ్వడం నేటి రాజకీయాల్లో పరిపాటిగా మారిందని వాటిని అమలు చేయడం ఆ పార్టీలకు సాధ్యం కావడం లేదన్నారు .గత వైసీపీ ప్రభుత్వం నవరత్నాలు అమలు చేయడం కోసం రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు అంతకు ముందు పని చేసిన టిడిపి ప్రభుత్వం ఇదే బాటలో పయనించిందన్నారు .ఆ అనుభవాలను పరిగణలోకి తీసుకోకుండా అదే తరహాలో హామీలు ఇచ్చిన ఎన్ డి ఏ కూటమి పార్టీలు ఇప్పుడు ప్రజలపై అదనపు భారాలకు సిద్ధమయ్యారని అన్నారు .సూపర్ సిక్స్ అమలు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి గుదిబండగా మారిందన్నారు. కేవలం ఎన్నికల్లో ఓట్లు కోసమే ఆర్థిక పరిస్థితిని అంచనా వేయకుండా హామీలు ఇవ్వడం జరిగిందన్నారు .సూపర్ సిక్స్ లో భాగమైన సామాజిక పింఛన్ల పెంపు మాత్రమే ఇప్పటికి అమల్లోకి వచ్చిందని మిగిలిన పథకాల అమలు ప్రశ్నార్థకంగా కనిపిస్తోందన్నారు .ఉచిత ఇసుక పాలసీ ప్రవేశపెట్టినప్పటికీ ఆ పాలసీ అమలు ఇంకా తేట తెల్లం కావడం లేదన్నారు.



# మొటిమలు, మచ్చల నివారిణి రోజ్ వాటర్



వర్షాకాలంలో చర్మంపై అనేక రకాల సమస్యలు కనిపిస్తాయి. వర్షాకాలంలో ముఖంపై మొటిమలు, మచ్చలు రావడం సర్వసాధారణం. మహిళలు ముఖంపై వచ్చే మొటిమలు మరియు మొటిమలను వదిలించుకోవడానికి బ్యూటీ క్రీమ్‌ను ఉపయోగిస్తారు. అయితే దీని తర్వాత కూడా మొటిమలు పోతాయని గ్యారెంటీ లేదు.

మీరు మొటిమలు మరియు మచ్చలతో కూడా ఇబ్బంది పడుతుంటే, ఈ హెూం రెమెడీ మీకు చాలా సహాయకారిగా ఉంటుంది. ముఖంపై వచ్చే మొటిమలను తగ్గించుకోవడానికి రోజ్ వాటర్ ను ఉపయోగించవచ్చు. రోజ్ వాటర్ ముఖం యొక్క pH స్థాయిని సమతుల్యం చేస్తుంది, ఇది ముఖంపై మొటిమలను తగ్గిస్తుంది.

**మొటిమలకు గులాబీని ఉపయోగించడం**

రోజ్ వాటర్‌లో ఆస్ట్రింజెంట్ లక్షణాలు కనిపిస్తాయి, ఇది చర్మానికి టోనర్‌గా పనిచేస్తుంది. ఇది మీ చర్మంలోని మురికిని మరియు సూక్ష్మక్రిములను తొలగిస్తుంది, రంధ్రాలను తెరుస్తుంది మరియు ముఖాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. వదులైన చర్మం కూడా రోజ్ వాటర్ ఉపయోగించి బిగుతుగా ఉంటుంది. రోజ్ వాటర్ వాడటం వల్ల మొటిమల నొప్పి కూడా తగ్గుతుంది.

**రోజ్ వాటర్ స్ప్రే**

రోజ్ వాటర్‌ను స్ప్రే లాగా అప్లై చేయడం వల్ల ముఖంలోని మొటిమలు తొలగిపోతాయి. రోజ్ వాటర్ స్ప్రే చేయడానికి, ముందుగా రోజ్ వాటర్ మరియు చిన్న స్ప్రే బాటిల్ తీసుకోండి. ముందుగా రోజ్ వాటర్‌ను స్ప్రే బాటిల్‌లో వేయండి. ఇప్పుడు మీ ముఖాన్ని క్లెన్సర్‌తో శుభ్రం చేసి ఆరనివ్వండి. ఆ తర్వాత రోజ్ వాటర్ ను ముఖంపై చిలకరించాలి. కొంత సమయం తర్వాత టిష్యూ పేపర్‌తో మీ ముఖాన్ని శుభ్రం చేసుకోండి.

**రోజ్ వాటర్ మరియు ముల్తానీ మిట్టి**

రోజ్ వాటర్ మరియు ముల్తానీ మిట్టి ఫేస్ ప్యాక్ జిడ్డు చర్మం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ముల్తానీ మిట్టి ముఖం నుండి అదనపు నూనెను గ్రహిస్తుంది మరియు చర్మాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. ఫేస్ ప్యాక్ చేయడానికి, ఒక టీస్పూన్ ముల్తానీ మిట్టి మరియు ఒక టీస్పూన్ రోజ్ వాటర్, ముల్తానీ మిట్టి మరియు రోజ్ వాటర్ బాగా కలపండి. మిశ్రమాన్ని తయారు చేసిన తర్వాత ముఖానికి అప్లై చేయాలి. పేస్ట్ ఆరిన తర్వాత ముఖానికి పట్టించాలి. వారానికి రెండుసార్లు ముఖానికి ప్యాక్ వేయండి.

**రోజ్ వాటర్ మరియు ఆపిల్ సైడర్ వెనిగర్**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది చర్మానికి మొటిమలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అరకప్పు రోజ్ వాటర్ మరియు 2 టీస్పూన్ల యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి. మీ ముఖాన్ని క్లెన్సర్‌తో కడుక్కోండి మరియు పొడిగా ఉంచండి. ఒక కప్పు ఆపిల్ సైడర్ వెనిగర్ మరియు రోజ్ వాటర్ కలపండి. ఈ మిశ్రమాన్ని కాటన్ సహాయంతో ముఖానికి పట్టించాలి. ముఖం ఆరిన తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి

**రోజ్ వాటర్ మరియు చందనం**

చర్మపు చికాకును తగ్గించే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ చందనంలో ఉంటుంది. స్కిన్ స్టిక్ మురికిని బయటకు తీసి చర్మాన్ని శుభ్రపరుస్తుంది. 2 టీస్పూన్ చందనం పొడి మరియు ఒక టీస్పూన్ రోజ్ వాటర్. రోజ్ వాటర్ మరియు గంధపు పొడిని కలిపి పేస్ట్ చేయండి. ఇప్పుడు ఆ పేస్ట్‌ని ముఖానికి పట్టించాలి. పేస్ట్ ఆరిన తర్వాత ముఖం కడగాలి.

# కాళ్ల వాపు కిడ్నీ జబ్బుకు సంకేతమా?



నడుము నొప్పి వస్తే చాలు కిడ్నీ జబ్బు ఉందని, కిడ్నీల్లో రాళ్లు ఉన్నాయని అందుకే నడుము నొప్పి వస్తుందని అంటారు. అలాగే మూత్రం రంగు మారితే, కాళ్ల వాపు వస్తే కిడ్నీలు పాడై పోయాయని భయపడతారు. అయితే ఇందులో కొంత నిజం ఉన్న మాట వాస్తవమే అయినా.. ప్రతి చిన్న విషయానికి మదన పడిపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు వైద్యులు. అలాగే శరీరంలో వచ్చే చిన్న చిన్న మార్పులను కూడా క్షుణ్ణంగా గమనించాలని సూచిస్తున్నారు.

దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి అనేది గుర్తించబడని ప్రజారోగ్య సంక్షోభం. దీని వల్ల చనిపోతున్న వారి సంఖ్య.. రొమ్ము క్యాన్సర్ లేదా ప్రోస్టేట్ క్యాన్సర్ కంటే ఎక్కువగా ఉంది. కిడ్నీ జబ్బు, మధుమేహం, అధిక రక్తపోటు ఈ మూడూ ఉన్న వారి కాళ్లలో ఎడెమా(వాపు) రావొచ్చు.

కాళ్ళ వాపుకు కారణాలేంటి? కాళ్లలో వాపు అనేక కారణాల వస్తుంది. ఈ కారణాలు సాధారణం నుండి తీవ్రమైనని వరకు ఉంటాయి. ఎక్కువ సేపు కూర్చున్నా లేదా నిలబడినా - లేదా మీరు చాలా బిగుతుగా ఉండే ప్యాంటు ధరించినా, మీ కాళ్ళలో ద్రవం పేరుకుపోతుంది దీని వల్ల కాళ్లు ఉబ్బుతాయి. ఇవి సులభంగా పరిష్కరించబడే పరిస్థితులు. మీరు అధిక బరువు, ఊబకాయం లేదా గర్భవతి అయినట్లయితే, మీరు తరచుగా కాళ్ళ వాపును కూడా గమనిస్తారు. ఎందుకంటే పై నుండి వచ్చే ఒత్తిడి మీ కాళ్ళలోకి ద్రవాన్ని క్రిందికి నెట్టివేస్తుంది.

**నిరంతర కాలు వాపు, అయితే, అంతర్లీన వైద్య పరిస్థితికి హెచ్చరిక సంకేతం కావచ్చు:** గుండె వ్యాధి లి దీర్ఘకాలిక సిరల లోపం, డీప్ వెయిన్ థ్రాంబోసిస్, గుండె వాపు (పెరికార్డిటిస్), మధుమేహం, కిడ్నీ వ్యాధి లేదా మూత్రపిండ వైఫల్యం, ఊపిరితిత్తుల రక్తపోటు మూత్రపిండాల పాత్ర రెండు మూత్రపిండాలు రక్తం నుండి అదనపు నీరు మరియు వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయడానికి "నెఫ్రాన్స్" అని పిలువబడే నిర్మాణాలను ఉపయోగిస్తాయి. అవి మూత్రాన్ని ఏర్పరుస్తాయి. ద్రవ సమతుల్యతను నియంత్రించడం ద్వారా, కిడ్నీలు మొత్తం శరీరంలో సోడియం, పొటాషియం, భాస్వరం మరియు కాల్షియం స్థాయిలను కూడా నియంత్రిస్తాయి. ప్రక్రియ సమర్థవంతంగా పనిచేయడానికి, మూత్ర పిండాలు సరైన ఒత్తిడిలో తగినంత రక్త ప్రవాహాన్ని పొందాలి. కిడ్నీకి దారి తీసే ధమనులు పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌తో బాధపడుతున్నట్లయితే లేదా దీర్ఘకాలిక సిరల లోపం వంటి రక్త ప్రవాహం మందగించినట్లయితే, మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేవు.

కిడ్నీ వ్యాధికి కారణమేమిటి, సమస్యలు ఏమిటి? 2015-2017 నుండి 76% కిడ్నీ ఫెయిల్యూర్ కేసులలో ప్రాథమిక రోగ నిర్ధారణ మధుమేహం లేదా అధిక రక్తపోటు, పరిస్థితులు అనుసంధానించబడి ఉన్నాయని సూచిస్తున్నాయి. మీకు మూత్రపిండ వ్యాధి ఉన్నట్లయితే, లక్షణాలు ఉన్నా లేదా లేకపోయినా, మీకు హృదయ సంబంధ వ్యాధులు మరియు మరణాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అదనంగా, రక్తపోటు చాలా ఎక్కువగా పెరిగితే హృదయ సంబంధ వ్యాధులు మూత్రపిండాల వ్యాధికి కారణమవుతాయి. వ్యాధి ముదిరే వరకు చాలా మందికి లక్షణాలు ఉండవు. కానీ అవి సంభవించినప్పుడు, అవి తరచుగా రక్తంలో వ్యర్థ పదార్థాల పేరుకుపోవడం వల్ల ఉంటాయి. మీరు రక్తపోటుతో పాటు రక్తహీనత, బలహీనమైన ఎముకలు, పోషకాహార లోపం మరియు నరాల మరియు రక్తనాళాలకు నష్టం కలిగించే అవకాశం ఉంది. సమస్యలు నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కానీ అవి చివరికి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. కిడ్నీలు విఫలమైన తర్వాత, మీరు సజీవంగా ఉండటానికి డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాలి.

కిడ్నీ- కాళ్ల వాపు మధ్య సంబంధం ఏంటి? మూత్రాన్ని వడపోసే నెఫ్రాన్‌లకు నష్టం జరగడం వల్ల నెఫ్రోటిక్ సింద్రోమ్ అని పిలిచే వ్యాధి బారిన పడతారు. మీ రక్తంలో ప్రోటీన్ అల్బుమిన్ స్థాయిలు తగ్గడం మరియు మూత్రంలో స్థాయిలు పెరగడం వలన ద్రవం పేరుకుపోతుంది. సాధారణంగా చీలమండలు మరియు పాదాల చుట్టూ ఎడెమా ఏర్పడుతుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండం అల్బుమిన్ మూత్రంలోకి ప్రవేశించనివ్వదు.

**రెండు పరీక్షలతో కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు: 1. రక్త పరీక్ష:** రక్త పరీక్ష ద్వారా క్రియేటినిన్ కాన్సన్ ట్రేషన్ ను గుర్తించవచ్చు. మూత్రపిండాల పనితీరు తగ్గితే, క్రియేటినిన్ పెరుగుతుంది. **2. మూత్ర పరీక్ష:** మూత్రంలో అల్బుమిన్ ఎంత ఉందో గుర్తించవచ్చు. దీని వల్ల మూత్రపిండాలు మూత్రాన్ని సక్రమంగా వడపోస్తున్నాయో లేదో తెలుసుకోవచ్చు. మీరు కాళ్ల వాపును గమనించినట్లయితే కారణాన్ని గుర్తించడానికి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. సమగ్ర వాస్కులర్ కేర్ అనేది మీ రక్త ప్రసరణ వ్యవస్థలోని ఏ భాగాలను ప్రభావితం చేస్తుందో నిర్ధారించడానికి సమగ్ర వాస్కులర్ పరీక్షను అందిస్తుంది. మూత్రపిండ వ్యాధి పాక్షికంగా కారణమో లేదో తెలుసుకోవడానికి రక్త పరీక్షలు అవసరం అవుతాయి.

# ధనియాలతో వర్షాకాలపు సమస్యలు దూరం



వంటలో చిటికెడు ధనియాల పొడి ఆహార పదార్థాల రుచిని పెంచుతుంది. కానీ ధనియాలు ఆహారాన్ని రుచికరమైనదిగా చేయడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో ధనియాలు నానబెట్టిన నీటిని తాగితే అనేక రోగాలు దూరమవుతాయని, త్వరగా బరువు తగ్గుతారని వైద్యులు చెబుతున్నారు.

ధనియాల గింజలు పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో కాల్షియం, ఐరన్, విటమిన్లు కె, సి, ఎ, ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ధనియాలలోని ఈ లక్షణాలన్నీ జీవక్రియ మరియు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.

ధనియాలు నానబెట్టిన నీటిని రోజూ తీసుకోవడం వల్ల కొవ్వు తగ్గుతుంది, జీర్ణక్రియ మెరుగుపడుతుంది మరియు మూత్ర పిండాల వ్యాధిని కూడా నయం చేస్తుంది. అంతే కాకుండా ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కంటెంట్ ఆర్థరైటిస్ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది.

ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ధనియాల నీరు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ తొలగిపోతాయి. మీరు ఈ పానీయంలో నిమ్మరసం మరియు తేనెను కూడా కలపవచ్చు. ఇది కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది.

**అలర్జీలను తగ్గిస్తుంది:** ధనియాల నీటిలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఫంగల్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. అదనంగా, ఈ పానీయం ఖనిజాలతో నిండి ఉంది. రోజూ ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల చర్మం యొక్క స్థితిస్థాపకత పెరుగుతుంది. మొటిమలు మరియు వివిధ చర్మ సమస్యలు తొలగిపోతాయి. అంతే కాకుండా, ఈ డ్రింక్‌లో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు శరీరం నుండి టాక్సిన్స్ మరియు అలర్జీలను తొలగించడంలో సహాయపడతాయి.

**శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది:** ధనియాలు కలిపిన నీరు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది మరియు శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది.


**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:** ఖాళీ కడుపుతో ధనియాల నీరు తాగడం వల్ల టాక్సిన్స్ తొలగిపోయి అపానవాయువు, గ్యాస్ట్రిటిస్ తగ్గుతాయి. అలాగే ఈ పానీయం జీవక్రియ రేటును మెరుగుపరుస్తుంది, ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**గుండెకు మేలు చేస్తుంది:** ధనియాల విత్తనాలు రక్తపోటు మరియు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

జుట్టు కూడా బాగా పెరుగుతుంది. ధనియాల నీటిలో ఉండే కె, సి మరియు ఎ విటమిన్లు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి మరియు జుట్టు చిట్లడం, చివర్లు చీలిపోవడాన్ని తగ్గిస్తాయి.

**ధనియాలు నీళ్ళ తయారుచేసే విధానం :** 1 టేబుల్ స్పూన్ ధనియాల గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయం ఈ మిశ్రమాన్ని మరిగించి వడకట్టాలి. అందులో నిమ్మరసం, తేనె కలిపి తాగాలి.

# మధుమేహాన్ని రివర్స్ చేయండి




మీరు డయాబెటిస్‌తో ఉన్నారా? రివర్స్ డయాబెటిస్ గురించి విన్నారా? మధుమేహాన్ని పూర్తిగా నయం చేయలేమని చెప్పడం పూర్తి నిజం కాదు. మీరు రివర్స్ డయాబెటిస్‌ను స్వీకరించినట్లయితే డయాబెటిస్ లేని జీవితాన్ని గడపడం పెద్ద విషయం కాదు. మధుమే హాన్ని ఎలా తిప్పికొట్టాలి?

**మధుమేహం యొక్క లక్షణాలు:** విపరీతమైన దాహం, తరచుగా మూత్ర విసర్జన, విపరీతమైన ఆకలి, మైకము, మసకదృష్టి, కాళ్లలో తిమ్మిరి, ఆకస్మికంగా బరువు తగ్గడం.

**రివర్స్ డయాబెటిస్ అంటే ఏమిటి?** మధుమేహం ఉన్నవారు జీవనశైలి ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం ద్వారా మధుమేహం లేని జీవితాన్ని గడపవచ్చు. మధుమేహాన్ని ఎవరు రివర్స్ చేయగలరో చూద్దాం.

మధుమేహం ప్రారంభమై 5 సంవత్సరాల లోపు ఉండాలి. మధుమేహం నిర్ధారణ అయినప్పుడు, HbA1c 9 కంటే తక్కువగా ఉండాలి. BMI -23 kg/sq. m. ఇంకా ఎక్కువ ఉండాలి. 60 ఏళ్లలోపు ఉండాలి. మధుమేహాన్ని తిప్పికొట్టే ప్రయత్నం చేయాలనే సంకల్పం ఉండాలి.

మధుమేహాన్ని రివర్స్ చేయడానికి ముందు షుగర్ లెవల్స్ ఎందుకు పెరుగుతుందో తెలుసుకోవాలి.

మన శరీరంలో రక్తంలో చక్కెరను పెంచడంలో మనం తీసుకునే ఆహారం ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఏయే ఆహారాలు పెంచుతాయనేది తెలుసు కోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు.

**ప్రజల సలహాలతో బాధపడకండి :** మీకు డయాబెటిస్ ఉందని చెబితే, అందరూ మీకు డాక్టర్ లాగా సలహా ఇస్తారు. మధుమేహం పూర్తిగా నయం కాదు. కానీ రివర్స్ డయాబెటీస్ ద్వారా డయా బెటిస్ రిస్క్ లేకుండా జీవితాన్ని గడపవచ్చని శాస్త్రీయంగా నిరూపించబడింది. డయాబెటిస్‌ను రివర్స్ చేయడానికి మీరు ఏమి చేయాలో చూద్దాం

**ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించండి:** మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ కేలరీల తీసుకోవడం తగ్గించాలి, ముఖ్యంగా కార్బోహైడ్రేట్ల నుండి కేలరీలు. మీరు తిన్న ప్రతిసారీ 200 గ్రాముల కంటే ఎక్కువ కేలరీలు తీసుకోవద్దు. మీ ఆహారంలో ఫైబర్ ఫుడ్స్, సోయా, బీన్స్, లీన్ మీట్, చికెన్ వీటిని ఉపయోగించుకోవచ్చు.

**రోజూ వ్యాయామం చేయండి :** రోజూ 30 నిమిషాల వ్యాయామం చేయాలి. శారీరక శ్రమ తక్కువగా ఉంటే మధుమేహం సమస్య పెరుగుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి వీలైనంత ఎక్కువ వ్యాయామం చేయండి మరియు నడవండి.

మీరు బరువు తగ్గినట్లయితే, మీరు డయాబెటిస్ ప్రమాదాన్ని సగానికి తగ్గించవచ్చు. మీ ఆహారం మరియు వ్యాయామం మీరు బరువు కోల్పోవడం మరియు మధుమేహాన్ని రివర్స్ చేయడంలో సహాయపడతాయి.

# సుగంధ ద్రవ్యాల రాణి, ఆరోగ్యానికి తొలగిస్తుంది హాని

మధుమేహం, ఊబకాయం, అధిక బరువు సమస్యతో బాధ పడుతున్నారు. దీనంతటికీ కారణం సరికాని జీవనశైలి, జంక్ ఫుడ్స్ వంటివి తినడం. ఇక చాలా మంది ఆహారపు అలవాట్లు, ఇతర కారణాల కారణంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్యల నుంచి బయట పడాలంటే తప్పనిసరిగా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. లేదంటే సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఇక రక్తపోటు, ఊబకాయం, అధిక బరువు సహా ఇతర అనారోగ్య సమస్యలు మనం నిత్యం వంటల్లో వినియోగించే పదార్థాలతో వస్తాయి.

ప్రస్తుత కాలంలో చాలా మంది అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు. దీనంతటికీ కారణం సరికాని జీవనశైలి, జంక్ ఫుడ్స్ వంటివి తినడం. ఇక చాలా మంది ఆహారపు అలవాట్లు, ఇతర కారణాల కారణంగా క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్యల నుంచి బయటపడాలంటే తప్పనిసరిగా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. లేదంటే సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఇక రక్తపోటు, ఊబకాయం, అధిక బరువు సహా ఇతర అనారోగ్య సమస్యలు మనం నిత్యం వంటల్లో వినియోగించే పదార్థాలతో తగ్గించుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మరి ఆ వంటింటి పదార్థం ఏంటి? ఎలాంటి సమస్యలు తగ్గుతాయి? పూర్తి వివరాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం

**ఏలకులు..**

భారతీయులు తమ వంటకాల్లో యాలకులు లేకుండా వంటలు చేయడం చాలా అరుదు. ఈ ఏలకులు సుగంధ ద్రవ్యాల్లో కీలకమైనది. సుగంధ ద్రవ్యాల రాణి అని ఏలకులను పిలుస్తారు. ఈ ఏలకులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అనేక ఆరోగ్య సమస్యలను నివారించడంలో అద్భుతంగా సహకరిస్తాయి. మరి ఏలకుల వలన ఎలాంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**1. హైపర్ టెన్షన్ కంట్రోల్**

హైపర్ టెన్షన్ అంటే అధిక రక్తపోటును నియంత్రించడంలో పచ్చి ఏలకులు ప్రయోజనకరంగా పరిగణిస్తారు. ఒక పరిశోధన ప్రకారం, 20 మంది హై బీపీ రోగులకు రోజూ ఏలకుల పొడిని తినిపించడం ద్వారా బీపీ సాధారణ స్థాయికి చేరినట్లు గుర్తించారు. ఎన్ఎస్‌బీఐ అధ్యయన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొన్నారు.

**2. పొట్ట కొవ్వును తగ్గించండి**

పచ్చి ఏలకులను తినడం ద్వారా త్వరగా బరువు తగ్గుతారు. వీటిని తినడం ద్వారా జీవక్రియ మెరుగవుతుంది. కొవ్వును తగ్గిస్తుంది. దీనిని రోజూ తినడం ద్వారా కొవ్వు త్వరగా కరిగిపోతుంది. తద్వారా బరువు తగ్గుతారు.



**3. డయాబెటిస్ నియంత్రణలో**

ఏలకులను తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు, షుగర్ నుండి ఉపశమనం పొందవచ్చు. అనేక పరిశోధనలలో, ఏలకులు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, మధుమేహాన్ని కంట్రోల్ చేయడంలో ప్రభావవంతంగా పరిగణించబడ్డాయి.

**4. ఆకలిని పెంచుతాయి**

టెక్సాస్ A&M అగ్రిలైఫ్ అధ్యయనంలో ఏలకులు ఆకలిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయని పేర్కొన్నా రు. ఏలకులు తినడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడుతుందని, ఆకలి పెరుగుతుందని అధ్యయనంలో తేలింది.

**5. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది**

ఏలకుల వినియోగం కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్, కాలేయ ఎంజైమ్‌లను తగ్గిస్తుంది. ఇది కాలేయం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. కాలేయంపై కొవ్వు పేరుకుపోకుండా కాపాడుతుంది. సిర్రోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**6. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది**

ఏలకుల్లో క్యాన్సర్‌ను నిరోధించే గుణాలు కూడా ఉన్నాయని కొన్ని అధ్యయనాల్లో తేలింది. కణితి కణాలను నాశనం చేసే శక్తి ఏలకులకు ఉందని పరిశోధకులు కనుగొన్నారు. అందుకే ఏలకులు తినడం ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

**7. ఓరల్ హెల్త్ బెనిఫిట్స్**

నోటి దుర్వాసన, చిగుళ్ల నొప్పి, దంతాల నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారు ఏలకులను తినడం ద్వారా ఉపశమనం పొందవచ్చు అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నాయి. దీని వల్ల నోటి ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయని చెబుతున్నారు.

# అదిగో నవలోకం..!

(వీరాభిమన్యు @ 60)

(సురేష్..9948546286)

శోభన్ బాబా..చంద్రమోహనా.. హర్నాధా.. కృష్ణంరాజా.. ఒకే ప్రశ్న..ఒకే సమాధానం.. సొగ్గాడు శోభన్ బాబు.. అంతకు చాలా ముందే అయ్యాడాతడు అభిమన్యు.. అంతవరకు సైడ్ యాక్టర్.. ఆ సినిమాలో మరణించి అయ్యాడు హీరో అందాల నటుడి జీవితంలో టర్నింగ్ పాయింట్.. అంతకు ముందు గూఢచారి 116 హీరో ఛాన్స్ మిస్సయిన లోటు భర్తీ.. అప్పటినుంచి ఉప్పు శోభనాద్రి జబర్దస్తీ..!

ఎన్టీఆర్..కాంతారావు... రాజనాల..ధూళిపాళ.. హేమాహేమీల నడుమ శోభన్ టైటిల్ రోల్.. నర్తనశాల నాటి అనుభవం.. సూపర్ హిట్ సంభవం.. పేరులోనే విక్టరీ.. హిట్ సినిమాల ఫ్యాక్టరీ.. మధుసూధనరావు ఉంటే కాంచన ఖాయం.. ఆమె నవలోకంలో .. ప్రేక్షక లోకం ఆ మైకంలో..!

కళ్లకు కట్టినట్టు భారతంలో కొన్ని సన్నివేశాలు.. కళ్లకు నిండుగా.. కనులు పండగా కిట్టయ్య విశ్వరూప సన్నివేశాలు.. కురుసభలో ఆవేశాలు.. పార్థుడికి రంగుల్లో దర్శనం.. రవికాంత్ నగాయిచ్ ప్రతిభకు నిదర్శనం..!

మాయాబజార్ ఎస్వీఆర్ అంతకాకపోయినా అదరగొట్టిన నెల్లూరు కాంతారావు భారీ రూపం.. ఘటోత్కచుడి పటాటోపం.. విరాటుడి బుల్లి భటులు.. కుప్పకూలిన భవంతులు.. చూస్తే వింత.. తలచుకుంటే పులకింత..!

సరే..కృష్ణుడు ఎన్టీఆర్.. చెప్పేదేముంది.. కొట్టిన పిండి.. నట విశ్వరూపం.. రూపు సమ్మోహనం.. అంతకు ముందు రామారావు వేసిన బృహన్నల... అందులో కాంతారావు సగం వెన్నెల.. ఎందరున్నా వీరాభిమన్యు శోభన్ సినిమా.. ఆయన రూపం..అభినయం.. ఆహార్యం..మరణం.. ఎన్నిసార్లు చెప్పినా కాబోదు చర్వితచర్వణం.. ఇంద్రుని,చంద్రుని అందాలు ఈతని సొమ్మే కాబోలు.. మౌనముగానే మనసును దోచే మన్మధుడితడే కాబోలు.. అవే మాటలు.. నిజాల మూటలు.. అందంతోనే ఏలాడు చిత్రసీమను.. అభిమన్యుడయ్యాడు అభినవ హీమాన్!

## అన్న క్యాంటీన్‌కు మంత్రి రూ.5 లక్షలు విరాళం అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన



పార్వతీపురం,సాలూరు, (విశాఖ సమాచారమ్): సాలూరు లోని అన్న క్యాంటీన్‌లో భోజనం అందించేందుకు మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రూ. 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. బుధవారం సాలూరు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పేదలు ఆకలితో అలమటించరాదనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది పేదల పట్ల మహత్తర కార్యక్రమం అని ఆమె పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా పేదలకు ఆహారం అందించే కార్యక్రమం జరగలేదని, ముఖ్యమంత్రి భాద్యతలు చేపట్టిన మొదటి రోజే అన్న క్యాంటీన్ లకు సంతకం చేశారని ఆమె తెలిపారు. రూ.5లకే భోజనం అందిస్తున్నామని ఆమె తెలిపారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు లేదా మరేదైనా పండుగ సందర్భాలలో అన్న క్యాంటీన్ లలో ఆహారాన్ని అందించి సోదరభావంతో ఆనందకరమైన క్షణాలను పంచుకోవాలని ఆమె ప్రజలను కోరారు. స్థల గుర్తింపు కారణంగా సాలూరులో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం కొన్ని రోజులు ఆలస్యమవుతుందని ఆమె తెలియజేశారు.మున్సిపల్ కమీషనర్ శ్రీమతి ప్రసన్న, మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్, ఇతర అధికారులు, అనధికారికులు హాజరయ్యారు.

# స్థానిక పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి

## సమాచార శాఖ డైరక్టర్ హిమాంశు శుక్లా



విజయవాడ, (విశాఖ సమాచారమ్): ప్రాంతీయ పత్రికలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లా అన్నారు. విజయవాడలోని సమాచార శాఖ డైరెక్టర్ కార్యాలయంలో పలువురు స్థానిక పత్రికల ఎడిటర్లు డైరెక్టర్‌ను కలసి సంస్థల పరిష్కరించాలని కోరుతూ వ్రత పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు ప్రెస్ అక్రిడిటేషన్స్, చిన్న, మధ్య తరహా దిన, వార, పక్ష, మాస పత్రికలకు రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల, కొత్తగా ఎంప్యానల్ మెంట్ కోసం నోటిఫికేషన్ విడుదల, ఇప్పటికే వెరిఫికేషన్ జరిగి పెండింగ్ లో ఉన్న పత్రికల ఎంప్యానల్ మెంట్ కు తగిన చర్యలు తీసుకోవాలని, 2019కు ముందు, తర్వాత చిన్న పత్రికల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, కోరారు. వీటిపై స్పందించిన డైరెక్టర్ వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు, క్రమం తప్పకుండా వస్తున్న పత్రికలు, మ్యాగజైన్‌లకు తప్పని సరిగా న్యాయం జరుగుతుందన్నారు. అవసరమైతే మరలా త్వరలో జర్నలిస్ట్ యూనియన్స్, ఎడిటర్ల అసోసియేషన్స్‌తో సమావేశం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. డైరెక్టర్ ను కలిసిన వారిలో పలువురు పాత్రికేయ సంఘాల నాయకులు, ఎడిటర్లు వల్లూరు ప్రసాద్ కుమార్ (అంతిమతీర్పు), ఎన్ కోటేశ్వరరావు (కామన్ మాన్ వాయిస్), డి నాగరాజు (పల్లె క్రాంతి), ఆర్. కోటేశ్వరరావు (వార్తా ప్రభ), జి. శివ నారాయణ (అమరావతి అపురూప), సురేష్ (మల్లెలవార్త ), కె.విలియం జన్సాన్ (ఆంధ్ర వాలా), జి. హరి ప్రసాద్ (ధరణి), ఈ.పి.పి.కుమార్ (భారత శక్తి) ఉన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి బిజెపి ప్రజాప్రతినిధులు.

## బిజెపి ఫ్లోర్ లీడర్ పెన్మత్స విష్ణు కుమార్ రాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా బిజెపి ప్రజా ప్రతినిధులు వ్యవహరించ నున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు , పట్టణాలు వారీగా ఉన్న మౌలిక సమస్యలే ప్రధాన అంశంగా సామూహిక సమస్యలు పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ శ్రీకారం చుట్టింది.

వారధి కార్యక్రమం బిజెపి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఆగస్టు 15 వతేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రారంభిస్తారు. ఆనాటి నుండి నిరంతర ప్రక్రియగా సమస్యల స్వీకరణ కొనసాగించడం జరుగుతుంది

ప్రజల నుండి స్వీకరించిన వినతులను రాష్ట్ర కార్యాలయం ఆధారంగా పరిష్కారానికి కృషి చేయడం జరగుతుంది.

బిజెపి ప్రజా ప్రతినిధులు రోజుకు ఒక్కరు రాష్ట్ర కార్యాలయంలొ అందుబాటులో ఉంటారు . ఆదివారం మినహా వర్కింగ్ డేస్ అన్నిరోజులు ప్రజల వద్ద నుండి సమస్యలు స్వీకరించడం జరుగుతుంది అదేవిధంగా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులకు సహకారంగా రాష్ట్ర పదాధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

వచ్చిన సమస్యలను ఏ ప్రభుత్వ శాఖ పరిధిలోకి వస్తుందన్న విషయం పరిశీలించి ఏస్థాయి అధికారి కి ఈ సమస్య వెళితే పరిష్కారం అవుతుందన్న ది పరిశీలించి వారికి పంపించడంతో పాటు సమస్యస్థాయిని బట్టి రాష్ట్ర కార్యాలయం ఆధారంగా సమస్య పరిష్కారం చేసేంత వరకు పని చేయడం జరుగుతుంది అదేవిధంగా సమస్య పరిష్కారం వివరాలు రాష్ట్ర కార్యాలయంలో అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుంది. ఈ మొత్తం కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఒక సాఫ్ట్ వేర్ వినియోగించడం జరుగుతుంది.

# ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి వేడుకలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ సి నీ దర్శకుల్లో మేటి దర్శకుడు హి చ్ కాక్ 125 వ జయంతి వేడుకలు మంగళ వారం సాయంత్ర ము వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖపట్నం పౌర గ్రంథాలయం లో ఘనంగ నిర్వహించ్చారు.తొలుత హిచ్ కాక్ ఫొటో కు నరవ ప్రకాశ రావు భరణికా న రామారావు .ఎస్ కే మిశ్రో పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు.

వక్తలు మాటలాడుతూ 18.19. శతాబ్దంలో తన చిత్రాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానము లేకున్నాను మంచి సినిమాలు అందించారు. అందుకే ఆయనను మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ అని పెరుగాన్చెరు.ఆయన ప్రపంచ సినిమా అభివృద్ధికి చేసిన సేవ లు మరువలేనివి ఆయన గొప్పతనం గురుంచి నేటి యువ దర్శకులు తె లియజెయాలనే ఉద్దెసమ్ తో ఈ జయంతి నీ జరిపినట్టు తెలిపారు వేడుకల లో భాగంగా ఆయన దర్శకత్వం లో 1963లొ తయారయిన THE BIRDS ఇంగ్లీష్ సినిమాను ప్రదర్శించ్చారు .నాటి పెట్టుబడి దారి సమాజం లో రసాయానిక పరిశ్రమల వ ళ్ల పర్యా వరణకు పక్షులకు ఆపద కలగడంతో పక్షులు ప్రతిఘటించ్చిన అంశాలను కళ్ళకు కట్టినట్లు చూపారు. చివరగా చిత్రము పై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో బి.చిన్నారావు, హుస్సన్, చాట్ల బాబు రావు రెడ్డి, ఎంవీవీ గుప్తా, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ టూరిజం మంత్రిని కలిసిన గంటా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సువిశాలమైన తీర ప్రాంతమున్న విశాఖ, భీమిలిలలో టూరిజం అభివృద్ధికి అపారమైన అవ కాశాలుంటాయని రాజస్థాన్ డిప్యూటి సీఎం, టూరిజం శాఖ మంత్రి దియా కుమారి అన్నారు. ఇటీవల జైపూర్ లో ఒక శుభకార్యానికి హాజరైన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. దియా కుమారి ఆర్థిక, స్త్రీ, శిశు సంక్షేమం, సాంస్కృతిక, పురావస్తు తదితర ఆరు మంత్రిత్వ శాఖలకు అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గుజరాత్‌లో టూరిజం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న విషయం విదితమే. భీమిలి నియోజకవర్గంలో టూరిజం అవకాశాల గురించి గంటాను మంత్రి దియా కుమారి అడిగి తెలుసుకున్నారు. దేశంలోనే రెండో మున్సిపాలిటీగా భీమిలికి గుర్తింపు ఉందని, సుందరమైన బీచ్, చారిత్రక కట్టడాలు, బౌద్ధరామాలు టూరిజానికి పట్టుగొమ్మలని గంటా చెప్పారు. చంద్రబాబు శ్రీకారం చుట్టిన విశాఖ ఉత్సవ్, భీమిలి ఉత్సవ్ లకు టూరిస్టుల నుంచి విశేష స్పందన వచ్చిందని వివరించారు. రాజస్థాన్ టూరిజం అభివృద్ధి అంశాలను దియా కుమారి ప్రస్తావించారు. బీచ్ టూరిజం, హెరిటేజ్ టూరిజం, టెంపుల్ టూరిజంలపై దృష్టి పెడితే ఆ రంగంలో అద్భుత ఫలితాలు వస్తాయన్నారు. అవకాశం మేరకు విశాఖపట్నం, భీమిలి సందర్శిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# ఆరిలోవలో హర్ ఘర్ తిరంగా ర్యాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమంలో భాగంగా ఆరిలోవ 13వ వార్డులో భారతీయ జనతా పార్టీ నాయకులు తిప్పన బోయిన కోటేశ్వరరావు, కొండపల్లి సతీష్ బాబుల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండాలతో బైక్ ర్యాలీలో హర్గర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా, భారత్ మాతాకీ జై వందేమాతరం అనే నినాదాలతో ర్యాలీని నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఈస్ట్ బీజేపీ కో కన్వీనర్ మదుపాడ సన్యాసిరావు, టిడిపి వార్డు అధ్యక్షులు పాత్ర కొండ ధర్మారావు గారు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు ఎర్రబెల్లి సురేష్, ప్రసంగి వాసు, తుర్కపూడి బాలస్వామి, కాకర పరశురాం, బండారు శ్రీనివాస్, కేఎల్ రాజేష్, గణేష్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన వైసిపి నాయకులు



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గలో రోలుగుంట మండలం జగ్గంపేట గ్రామానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు చెరకాపు సాంబమూర్తి, వజ్రపు ఈశ్వరరావు, చెరకాపు సురేష్ కుమార్, చెరకాపు కిరణ్ తదితరులు సోమవారం చోడవరం నియోజకవర్గ జనసేన ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. రాజు వారిని పార్టీలోకి ఆహ్వానించి కండువాలు వేసి అభినందించారు.

# గనుల తవ్వకాలకుఅనుమతి ఇస్తే ప్రజలకు నష్టం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆనందపురం మండలం కుసలవాడ పంచాయతీ పరిధిలో గనుల తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇస్తే పరిసర ప్రాంతాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని సిపిఎం పార్టీ భీమిలి జోన్ కార్యదర్శ ఆర్ ఎస్ ఎన్ మూర్తిఅన్నారు. స్థానిక చిట్టివలస లో గల పార్టీ కార్యాలయం లో గురువారం జరిగిన సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూగనుల తవ్వకాలకు ప్రజాభిప్రాయం సేకరణకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వం అనుమతిస్తే పంచాయతీ పరిధిలో ఆరు గ్రామాలకు గ్రామాల ప్రజలకు తీవ్రం నష్టం జరుగుతుందని దీనివల్ల పర్యావరణ కాలుష్యం జరిగి ప్రజలు అనేక అనారోగ్యాల పాలు అవుతారని, కావున తక్షణమే గనులు తవ్వకాల జీవోను నిలుపుదల చేయాలనిఆయన డిమాండ్ చేసారు. సమావేశంలో భీమిలి సిపిఎం పార్టీ జూన్ కమిటీ నాయకుల రవ్వ నర్సింగరావు ఎస్ అప్పలనాయుడు ముద్దాడ రాము పంపాను సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దివ్య చరిత్ర - నలభయ్యవ రోజు - మహావృక్షం కింద తిరుమంత్ర ఉపదేశం

పాఠకులకు నమస్కారం, పోయిన భాగంలో మనం మన మొగలిచెర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామి వారు, ఆ పరమాత్మ ఆజ్ఞ ప్రకారంగా వారి ఆశ్రమ నిర్మాణం వారే స్వయంగా చూసుకోదలచి, శ్రీధరరావు దంపతులతో కలిసి వారు ఇన్ని నాళ్ళు సాధన చేసిన ఆ మాల్యాద్రి మీద నుంచి కిందకు దిగడం వరకు చదువుకున్నాము. ఇక ఇప్పటి ఈ భాగంలోకి వస్తే, శ్రీ స్వామి వారు మరియు శ్రీధరరావు దంపతులు మెట్లు దిగి రాగానే, శ్రీ స్వామి వారు ఆ మార్గంలో ఉన్న ఒక మాహా వృక్షం కింద నిలబడి ప్రభావతి గారితో, "అమ్మా! నీకు వైష్ణవ మంత్రము ఉపదేశించటానికి ఇదే సరైన సమయం, మీరు ఇరువురూ నేను ఇప్పుడు చెప్పబోయే మంత్రాన్ని నా వెంబడి పలకండి. ఇక ఈ మంత్రం యొక్క సకల అంగ ఉపాంగలలో గల అర్థాన్ని, జప విధానాన్ని మళ్ళీ నీకు వివరిస్తాను" అని చెప్పి ఆ మహావృక్షం కింద కూర్చొని ఒక 5 నిమిషాలలో సమాధి నిష్ఠలోకి వెళ్లిపోయారు. అలా వెళ్లిన మరు 5 నిమిషాలకి శ్రీ స్వామి వారు తిరు మంత్రాన్ని ఉపదేశించడం ప్రారంభించారు. నిజంగా ఆ దంపతులు ఎంతటి అదృష్టవంతులో కదా! శ్రీ స్వామి వారిది మధుర స్వరం, ఇక ఆ స్వరంతో శాస్త్రం తెలిపిన విధంగా ఛందోబద్ధంగా తిరు మంత్రాన్ని సాక్షాత్తు గురుస్వరూపమే గురుస్థానంలో ఉండి ఉపదేశిస్తుంటే ఆ దంపతులు తిరిగి పలుకుతున్నారు అంటే ఎంతటి మహద్భాగ్యము వారిది!

ఇక అలా ఆ మంత్రాన్ని శ్రీ స్వామి వారు ఎన్ని సార్లు అలా చెప్పారో వారితో పాటు ఆ దంపతులు కూడా మైమరపుతో అన్నిసార్లూ ఆ దంపతులు తమ చుట్టూరు ఉన్న ప్రపంచాన్ని, నిర్విరామంగా సాగుతున్న కాలాన్ని సైతం మర్చిపోయి పలకసాగారు. ఆ తన్మయత్వంలో ఓలలాడుతున్న ఆ దంపతులను, వాళ్ళ ఎద్దుల బండి తోలే మనిషి పిలుపు మళ్ళీ మాములు ప్రపంచంలోకి తీసుకువచ్చింది. బండితోలే అతను "అయ్యా! పొద్దుగూకుతోంది, వెలుతురు తక్కువయ్యే లోపు మనం ఊరు చేరాలి, ఈ మధ్య చిరుత కూడా తిరుగుతోంది అంట" అని అన్నారు. ఆ మాట విన్న శ్రీ స్వామి వారు "అవును ఇక బయలుదేరుదాం" అని ముందుకు సాగారు. ఇక శ్రీధరరావు దంపతులు మరియు శ్రీ స్వామి వారు అందరూ ఎద్దుల బండిలో ప్రయాణించి మొగిలిచెర్లలోగల శ్రీధరరావు గారి ఇంటికి చేరేసరికి పొద్దుగూకింది. శ్రీధరరావు దంపతులు శ్రీ స్వామి వారి కోసం, వారి ఇంటికి 10 అడుగులు దూరంగా ఉండి వాళ్ళ కంపౌండ్లోనే ఉన్న కొత్తిల్లు గా వ్యవరించబడే ఇంట్లో, శ్రీ స్వామి వారు ఉండటానికి ఒక నవారు మంచం దాని మీద ఒక దిండు దుప్పటిని ఏర్పాటు చేశారు. ఆ తరువాత ఆరోజుకి అందరూ విశ్రమించారు.




సమయం తెల్లవారుజామున 3.30 గంటలు, ఆ సమయములో అందరికీ ఒక మధురస్వరంలో భజన పాట ఒకటి వినిపించింది. కుతూహలం కొద్దీ అందరూ చూసేసరికి శ్రీ స్వామి వారు, ఎంతో ఉత్సాహంగా, వారి ఆజానుబాహు రూపంలో దిగంబరంగా షుమారు ఎకరా విస్తీర్ణం వుండే శ్రీధరరావు గారి ఇంట్లో హాయిగా కలియ తిరుగుతున్నారు. శ్రీ స్వామి వారు అందర్నీ తమ కనులతో పలకరిస్తూ, పాట పాడుకుంటూ శ్రీధరరావు గారి ఇంటి ఆవరణలో తిరగసాగారు. చూస్తున్న శ్రీధరరావు దంపతులకి, వారి కుమారులు నాగేంద్ర ప్రసాద్ గారికి మరియు శ్రీధరరావు గారి తల్లిగారైన సత్యనారాయణమ్మ గారికి ఆ పొగమంచు కప్పిన ప్రకృతి , అందులో కోరికలతో స్తుతిస్తున్న భక్తుడికి సాక్షాత్కరించి, సాక్షాత్కరించని పరమాత్మలాగా శ్రీ స్వామి వారు కాసేపు కనపడి మళ్ళీ కనపడకుండా పోతూ, శ్రీకృష్ణుల వేణుగానం లాంటి సమ్మోహనమైన స్వరం వినిపిస్తున్న ఆ క్షణం వారి మదిలో చెదరని ఒక అందమైన ముద్రని వేసింది.

ఇక అటుపైన జరిగిన వృత్తాంతాన్ని మరొక భాగములో తెలుసుకుందాం. అలానే, ఇంతటి సుమనోహరులైన శ్రీ స్వామి వారి మందిరాన్ని మీరంతా ప్రత్యక్షంగా దర్శించి తరించాలాని నా విన్నపం.



# సినిమా

## ఆ అర్హత నాకింకా రాలేదనుకుంటున్నా : శ్రీలీల



ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'ఆయ్'. మేం ఫ్రెండ్సుండి అనేది ఉపశీర్షిక. నయన్ సారిక హీరోయిన్. అంజి కె.మణిపుత్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని దసపల్లా హోటల్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నటులు నిఖిల్, శ్రీలీల, దర్శకులు చందూ మొండేటి, అనుదీప్ కేవీ, వేణు యెల్దండి అతిథులుగా హాజరై సందడి చేశారు.

నితిన్ మాట్లాడుతూ.. "ఈ సినిమా కోసం టీమ్ అంతా ఎంతో కష్టపడింది. అంజి చెప్పిన ఈ కథ నచ్చగానే వెంటనే అంగీకరించా" అని తెలిపారు.

"సోషల్ మీడియాలో ఇటీవల ఎక్కువగా 'ఆయ్' సినిమా దృశ్యాలే కనిపిస్తున్నాయి. పబ్లిసిటీ బాగుంది. గతంలో బన్నీ వాసుతో కలసి నేను పని చేశా. ఆయన చిత్రాలను బాగా ప్రమోట్ చేస్తుంటారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ బాగున్నాయి. రెండో సినిమాగా ఇలాంటి కథను నితిన్ ఎంపిక చేసుకోవడం అభినందనీయం. ఈ మూవీ పెద్ద విజయం అందుకోవాలని కోరుకుంటున్నా. ' ఏంటి నిఖిల్ కనిపించట్లేదు ' అని అరవింద్ సర్ అడిగారు. స్వయంభూ సినిమా పనుల్లో బిజీగా ఉన్నా.. అందుకే బయటకు రావట్లేదు అని చెప్పా' అని నిఖిల్ పేర్కొన్నారు.

"ఓ అతిథిగా వచ్చేంత అర్హత నాకింకా రాలేదనుకుంటున్నా. అందుకే సినిమా కుటుంబంలోని ఓ సభ్యురాలిగా ఇక్కడకు వచ్చా. నితిన్ 'మ్యాడ్'లో చక్కగా నటించారు. నాకు ఇలాంటి జానర్ సినిమాలంటే ఇష్టం. 'గోదావరి' సినిమా చూసినప్పటి నుంచి ఆ ప్రాంతంపై ఇష్టం కలిగింది" అని శ్రీలీల అన్నారు.

అల్లు అరవింద్ మాట్లాడుతూ.. "ఈవెంట్ కు ఆహ్వానించేందుకు శ్రీలీలకు ఫోన్ చేశాం. గీతా ఆర్ట్స్ నుంచి కాల్ వస్తే సినిమా ఆఫర్ అనుకున్నా సర్ అని చెప్పింది (నవ్వుతూ). లీల.. త్వరలో మా బ్యానర్ లో తెరకెక్కే ఓ సినిమాలో మంచి పాత్ర పోషించబోతున్నావ్. నితిన్‌ని హీరోగా తీసుకునే టైమ్‌లో ఎన్టీఆర్‌కు ఫోన్ చేస్తే ఎవరి కష్టం వాళ్లదే సర్.. తనకు కథ నచ్చింది. వేరే వాటి గురించి ఆలోచన వద్దు అని చెప్పాడు. ఈ సినిమా గురువారం ఉదయం కాదు సాయంత్రం నుంచి ప్రదర్శితమవుతుంది" అని తెలిపారు.

## మాటలు తక్కువ యాక్షన్ ఎక్కువ



డీవీవీ దానయ్య, ఎస్.జె.సూర్య, ప్రియాంక, నాని, హన్షిత

'సరిపోదా శనివారం'తో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయ కుడు నాని. ఆయన.. ప్రియాంక అరుల్ మోహన్ జంటగా వివేక్ ఆత్రేయ తెర కెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మించారు. ఎస్.జె. సూర్య ముఖ్య పాత్ర పోషించారు. ఈ సినిమా ఈనెల 29న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో ట్రైలర్ విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రాన్ని బట్టి చూస్తే ఇది సోకులపాలెం అనే ప్రాంతం చుట్టూ తిరిగే కథగా ఉండను న్నట్లు అర్థమవుతోంది. ఆ ప్రాంత వాసుల్ని దారుణంగా హింసించే దయా అనే పోలీస్ పాత్రలో ఎస్.జె.సూర్య కనిపించారు. తన కోపాన్ని శనివారం మాత్రమే చూపించే సూర్య పాత్రలో నానిని పరిచయం చేశారు. మరి తను దయా బారి నుంచి సోకులపాలెం వాసుల్ని కాపాడటానికి ఏం చేశాడన్నది ఆసక్తికరం. "నాకు కోపం వచ్చింది. నాకు కోపం వచ్చిందంటే వీడు నా వాడు. ఇది నా సమస్య", "పోతారు. మొత్తం పోతారు" అంటూ ట్రైలర్‌లో నాని చెప్పిన డైలాగ్స్ ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా హీరో నాని మాట్లాడుతూ.. "ఈ ట్రైలర్ తొలి కట్ చూసినప్పుడే దీన్ని సుదర్శన్‌లో చూడాలనుకున్నా. ఇప్పుడది ప్రేక్షకుల మధ్య కూర్చొని తెరపై చూసినప్పుడు కడుపు నిండిపోయింది. ఈనెల 29న మళ్లీ ఇక్కడే ప్రేక్షకుల మధ్యలో కూర్చొని సినిమా చూద్దాం. ఈ చిత్రంలో డైలాగ్‌లు తక్కువ యాక్షన్ ఎక్కువ. కచ్చితంగా ఈనెలాఖరు అదిరిపోతుంది. ఈ సినిమాతో థియేటర్స్‌లో వేడుక చేద్దాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జె.సూర్య, డీవీవీ దానయ్య, ప్రియాంక అరుల్ మోహన్, దాసరి కల్యాణ్, హర్షిత్ రెడ్డి, హన్షిత తదితరులు పాల్గొన్నారు.

## హాలీవుడ్ వెబ్ సిరీస్‌లో టబు



టాలీవుడ్, బాలీవుడ్‌లలో స్టార్ హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్న టబు.. ప్రస్తుతం హాలీవుడ్ వెబ్ సిరీస్‌తో బిజీగా ఉన్నారు. తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిన విశేషాలను ఆమె పంచుకున్నారు. ఇందులో తన పాత్ర ఎంతో ప్రత్యేకంగా ఉంటుందన్నారు.

"డ్యూన్: ప్రాఫెసీ'లో సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్ర పోషించడం అసాధారణ అనుభూతి. దర్శక, నిర్మాతలు నన్ను సంప్రదించగానే ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా ఓకే చెప్పేశాను. ఎందుకంటే ఇది చాలా శక్తిమంతమైన పాత్ర. ఒక నటిగా ఇలాంటి పాత్రల్లో చేసినప్పుడు సంతృప్తి ఉంటుంది. బలమైన, తెలివైన, ఆకర్షణీయమైన పాత్ర ఇది. సిరీస్‌కు ఎంతో కీలకం. కచ్చితంగా అందరికీ నచ్చుతుంది. ఒకప్పుడు చక్రవర్తి ప్రేయసిగా ఉన్న ఆమె తిరిగి ప్యాలెస్‌కు రావడంతో ఇది మొదలవుతుంది. 'జియో సినిమా' ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను పలకరించడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. సిరీస్ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే నేను కనిపిస్తాను' అని చెప్పారు. ఇంత పెద్ద ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఫ్యాన్స్ కంగ్రాట్స్ చెబుతున్నారు.

ఈ 'డ్యూన్: ప్రాఫెసీ' సిరీస్‌ను మొదట 2019లో ప్రకటించారు. డ్యూన్: సిస్టర్‌హుడ్ పేరుతో రానున్నట్లు తెలిపారు. మనిషి మనుగడకు ముప్పు తెచ్చే శక్తులతో హర్కొనెన్ సిస్టర్స్ ఎలా పోరాడారనే అంశంపై దీనిని తెరకెక్కిస్తున్నారు. నవంబర్‌లో ఇది ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలుస్తోంది.

## మరోసారి రోబోగా మారి



'తేరీ బాతో మే ఐసా ఉల్జా జియా' చిత్రంలో రోబో పాత్రలో నటించి మంచి ప్రశంసలతో ఈ ఏడాదిని ప్రారంభించింది బాలీవుడ్ అందాల తార కృతి సనన్. ఆమె, షాహిద్ కపూర్ నటించిన సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ ప్రేమకథా చిత్రమిది. అమిత్ జోషి తెరకెక్కించిన ఈ సినిమాలో సిఫ్రా అనే రోబోగా ఓ సరికొత్త పాత్రలో కనిపిస్తూ.. కృతి తెరపై సందడి చేసింది. రోబోతో మానవుడు ప్రేమలో పడితే ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొవాలనే కథాంశం ఆధారంగా దీన్ని రూపొందించారు. ఇప్పుడీ సినిమాకి కొనసాగింపుగా మరో చిత్రాన్ని తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపింది కృతి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. "ప్రస్తుతం సీక్వెల్‌కు సంబంధించిన స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉంది చిత్రబృందం. తొలిభాగం కన్నా రెట్టింపు సరదా సంభాషణలతో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ సీక్వెల్ కోసం మీతో పాటు మేమూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా"మని చెప్పుకొచ్చింది. మరి మరోసారి రోబోగా కృతి చేసే హంగామా ఎలా ఉండనుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## అంత నిజాయతీగా సినిమాలు చేస్తున్నా



"నేను చదివినవీ, చూసినవి, విన్నవే నా సినిమాలు" అంటున్నారు హరీశ్ శంకర్. మనం మరిచిపోయిన జ్ఞాపకాల్ని గుర్తు చేస్తూ... గుర్తున్న జ్ఞాపకాల్ని తెరపై ఆవిష్కరిస్తూ... రవితేజ నుంచి ప్రేక్షకులు ఏం ఆశిస్తారో అలాంటి అంశాలతో చేసిన సినిమానే 'మిస్టర్ బచ్చన్' అని చెబుతున్నారు. మాస్ చిత్రాలకు పెట్టింది పేరైన ఆయన... రవితేజ కథానాయకుడిగా తెరకెక్కించిన చిత్రమే 'మిస్టర్ బచ్చన్'. 'షాక్', 'మిరపకాయ్' తర్వాత ఈ కలయికలో రూపొందిన మూడో చిత్రమిది. టి.జి.విశ్వప్రసాద్ నిర్మించారు. నేటి సాయంత్రం ప్రీమియర్ షోలతోనే ఈ సినిమా సందడి మొదలవుతోంది. ఈ సందర్భంగా హరీశ్ శంకర్ మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు.

"నిజాయతీ కలిగిన హీరోయిజమే ఈ సినిమా చేయడానికి కారణం. 1980 దశకంలో ఉత్తర భారతదేశంలో జరిగిన ఓ వాస్తవ సంఘటనతో హిందీలో 'రైడ్' తీశారు. నేను కాస్త స్వేచ్ఛ తీసుకుని 80 - 90ల మధ్య జరిగే కథగా మలిచా. ఆ రోజుల్లోనే రూ.లక్షలు ఎర వేసినా సరే లొంగకుండా విధులు నిర్వర్తించిన ఓ అధికారి కథ. నిజాయతీ అనేది ప్రతి ఒక్కరిలోనూ తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇప్పుడు అది చాలామందిలో కనిపించదు. ఎవరైనా అలాంటి మానవతా విలువలతో కనిపిస్తే వాళ్లు హీరోలా కనిపిస్తారు. ఆ అంశమే నచ్చి ఈ కథని తెరపైకి తీసుకొచ్చా. మాతృకకీ, ఈ సినిమాకీ అజయ్ దేవగణ్‌కీ, రవితేజకీ మధ్య ఉన్నంత తేడా ఉంటుంది. అజయ్ దేవగణ్ అనగానే ఓ రకమైన గాఢత గుర్తొస్తుంది. రవితేజ అనగానే మాస్ ఇమేజ్‌తోపాటు, ఆయన మార్క్ సరదా అంశాలూ గుర్తొస్తాయి. అందుకు తగ్గట్టుగానే ఈ సినిమాలో మార్పులు చేశా. నిజాయతీగా ఉన్నవాళ్ల ఇంట్లో సరదాగా కూడా ఉండొచ్చు కదా. నిజాయతీ ఉన్నవాళ్ల జీవితాల్లో అది మాత్రమే కాకుండా రొమాన్స్, ఫన్ కూడా ఉంటాయి కదా. ఆ కోణంలో ఆలోచించే ఈ కథని మలిచా".

"రవితేజ ఈ మధ్య కొత్త రకమైన ప్రయత్నాలు చేశారు. అందుకే నేను ఆయన శైలి అంశాలతో చూపిస్తేనే కొత్తగా ఉంటుందని ఈ సినిమా చేశా. కొత్తగా నేనేలాంటి ప్రయోగం చేయలేదు. 'రైడ్'లో సినిమా మొదలైన ఇరవై నిమిషాలకే హీరో ఇంట్లోకి వెళ్లిపోతాడు. అక్కడి నుంచి, చివరి వరకూ అదే ఇంట్లోనే కథ సాగుతుంది. అది చూస్తున్నప్పుడు ఒకే నేపథ్యం అన్నట్టుగా ప్రేక్షకుడు కాస్త ఒత్తిడికి గురవుతాడు. అలా ఉండకూడదనే 'మిస్టర్ బచ్చన్'లో విరామం సమయంలో హీరో ఇంట్లోకి వెళతాడు. అలా అప్పటిదాకా బయటే సాగే ఈ కథలో వినోదం సృష్టించే ప్రయత్నం చేశా. రవితేజ, భాగ్య శ్రీ బోర్సే ప్రేమికులుగా కనిపిస్తారు. నేను పుట్టి పెరిగిన బీహెచ్ఈఎల్ కాలనీ నేపథ్యంలో ఓ ప్రేమకథ చేయాలనే కోరిక ఎప్పట్నుంచో ఉంది. కానీ నాకున్న ఒప్పందాలు, ఇమేజ్ వల్ల ఆ కోరిక తీరలేదు. ఆ ఇమేజ్‌ని పక్కనపెట్టి 'దాగుడు మూతలు' చేద్దామని స్క్రిప్ట్ పట్టుకుని పరిశ్రమ మొత్తం తిరిగా. ఎవరికి చెప్పినా ఇద్దరు హీరోల కథ కదా, నీతో సోలోగా అయితేనే చేస్తామని చెప్పారు. ఆ తరహా ప్రేమకథ చేయాలనే కోరిక కూడా ఈ సినిమాతో కొంతవరకు తీరింది. హీరో రవితేజ, నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ వల్లే ఈ సినిమాని ఇంత ఘనంగా, ఇంత వేగంగా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. గత చిత్రాల ఇమేజ్ అంటూ ఏమీ ఉండకూడదనే భాగ్యశ్రీ బోర్సేని కథానాయికగా ఎంపిక చేశా. మిక్కీ జె.మేయర్, ఆయనంక బోస్, ఉజ్వల్ కులకర్ణి... ఇలా సాంకేతిక బృందమంతా అద్భుతమైన పనితీరు కనబరిచింది".

"నాకు కమర్షియల్ టెంప్లేట్‌ని పరిచయం చేసింది మా నాన్న. ఆయన అమితాబ్ బచ్చన్ అభిమాని. ఆయన వల్లే నాకు హీరోయిజం అంటే ఏమిటో అర్థమైంది. హైదరాబాద్‌లోనే పెరిగాను కాబట్టి తెలుగు సినిమా ప్రభావం ఎంతుందో నాపైన హిందీ సినిమా ప్రభావం కూడా అంతే ఉంటుంది. అది ఈ సినిమాలో చూస్తారు. దర్శకుల పరంగా ప్రభావితం చేసినవాళ్లంటే... జంధ్యాల, బాపు రమణల సినిమాల్లోని సంభాషణలు ఎక్కువగా వినేవాణ్ని. ఆ తర్వాత ఈవీవీ సినిమాలకు బాగా ఆకర్షితుడయ్యా. కేవలం సంభాషణల కోసం వాళ్ల సినిమాలు చూసేవాణ్ని".

"ఓ మంచి సినిమానో లేదంటే, ఓ పుస్తకమో నాకు బాగా నచ్చిందంటే... దాన్ని ఎప్పుడెప్పుడు తెరపైకి తీసుకొద్దామా అనే ఉత్సుకత నాలో మొదలవుతుంది. 'స్పెషల్ ఛబ్బీస్' చూశాక కూడా అంతే ఆసక్తి చూపా. ఆలస్యం అయ్యేసరికి వేరేవాళ్లు ఆ ప్రయత్నం చేశారు. లేదంటే నా కెరీర్‌లో మరో రీమేక్ ఉండేది. సాటి రచయితకీ, దర్శకనిర్మాతలకీ, వాళ్ల సృజనాత్మకతకీ గౌరవం ఇస్తూ... న్యాయంగా వాళ్ల దగ్గర హక్కులు తీసుకుని, అందరికీ రీమేక్ అని చెప్పి మరీ చేస్తున్నా. ఇప్పుడు ఎంతమంది ఫ్రీమేక్ చేయడం లేదు? కానీ నేను నా చిత్రాల్లోని హీరో పాత్రలు ఉన్నంత నిజాయతీగా నేను సినిమాలు చేస్తున్నా. ఆ విషయంలో నన్ను గౌరవించాలి కదా (నవ్వుతూ)".

## అది తెలిసిన ఏకైక వ్యక్తి అల్లు అర్జునే : బన్నీ వాసు ఎమోషనల్ స్పీచ్



స్నేహితుడికి అవసరం ఉందంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా అల్లు అర్జున్ అండగా ఉంటారని నిర్మాత బన్నీ వాసు అన్నారు. 'ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. అల్లు అర్జున్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు.

"నాకు కష్టం వచ్చిందంటే ఇద్దరు వ్యక్తులు ఎప్పుడూ ముందుంటారు. వాళ్లలో ఒకరు మా అమ్మ అయితే.. రెండో వ్యక్తి నా స్నేహితుడు అల్లు అర్జున్. 'ఆయ్' సినిమా ప్రచారం సరిగ్గా జరగడంలేదని.. బన్నీని పోస్ట్ పెట్టమని అడగాలని మా టీమ్ వాళ్లు కోరారు. కానీ, నేను ఆయన్ను అడగలేదు. నేను సమాచారం ఇవ్వకుండానే ఆయనే తన ఎక్స్‌లో ఈ చిత్రం గురించి పోస్ట్ చేశారు. నాకు అవసరం ఉన్న ప్రతిసారి ఆయన ముందుండి నడిపిస్తారు. ఒక స్నేహితుడికి కష్టమొస్తే.. తనకు ఎలా సపోర్ట్ చేయాలని తెలిసిన ఏకైక వ్యక్తి నా దృష్టిలో అల్లు అర్జునే. 20 ఏళ్ల క్రితం నేను గీతా ఆర్ట్స్ నుంచి వెళ్లిపోవాల్సిన సంఘటన ఎదురైంది. ఆరోజు బన్నీ నాకు సపోర్ట్ చేయడం కోసం వాళ్ల నాన్నను కూడా ఎదిరించారు. అప్పుడు ఆయన సపోర్ట్ చేయకపోతే ఈరోజు నేను ఈ స్థానంలో ఉండేవాడిని కాదు. తన స్నేహితుల్లో ఎవరికి అవసరం వచ్చినా ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా బన్నీ సపోర్ట్ చేస్తాడు. మంచి వ్యక్తి" అంటూ తమ స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు.

'సినిమాలకు సంబంధించిన విషయాలను సినిమా వరకు మాత్రమే ఆలోచించగల హీరో ఎన్టీఆర్. 'ఆయ్' ట్రైలర్‌ను పిఠాపురంలో చేయాలని నాకు అనిపించినప్పుడు ఎన్టీఆర్‌కు ఈ సమాచారాన్ని అందించాం. నిర్మాతకు ఉపయోగపడుతుందంటే మిగతా విషయాలేవీ పట్టించుకోవద్దు అని చెప్పారు. ఈ విషయంలో ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. నేను మొదటి నుంచి పవన్ కల్యాణ్ అభిమానిని. ఈరోజు ఆయనతో పాటు పొలిటికల్ జర్నీలో ఉంటున్నానంటే నా అదృష్టమని చెప్పాలి' అంటూ బన్నీ వాసు భావోద్వేగానికి గురయ్యారు. ఎన్టీఆర్ బావ మరిది నార్నే నితిన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'ఆయ్'. మేం ఫ్రెండ్సుండి అనేది ఉపశీర్షిక. నయన్ సారిక హీరోయిన్. అంజి కె.మణిపుత్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## బిగ్‌బాస్ హోస్ట్‌గా విజయ్ సేతుపతి



పాపులర్ తమిళ రియాల్టీ షో 'బిగ్‌బాస్'కు ఇప్పటివరకు స్టార్ హీరో కమల్ హాసన్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన ఈ కార్యక్రమానికి విరామం ప్రకటించారు. దీంతో రానున్న సీజన్‌కు హోస్ట్‌గా ఎవరు ఉంటారనేది చర్చనీయాంశంగా మారింది. ఈనేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

స్టార్ హీరో విజయ్ సేతుపతి తమిళ బిగ్‌బాస్‌కు హోస్ట్‌గా వ్యవహరించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలో ప్రారంభం కానున్న ఈ షోకు సంబంధించిన టీజర్‌ను కూడా సిద్ధం చేశారని టాక్. విజయ్ సేతుపతి ఓవైపు నటనతో పాటు వ్యాఖ్యాతగానూ అలరిస్తున్నారు. సన్ టీవీలో ప్రసారమవుతున్న 'మాస్టర్ చెఫ్'తో పాటు మరో కార్యక్రమానికి ఆయన హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు బిగ్ బాస్ వేదికపై కూడా సందడి చేయ నున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ఆయన అభిమానులు ఎదురుచూస్తున్నారు.

ఇక తమిళ బిగ్‌బాస్‌కు ఇప్పటివరకు వ్యాఖ్యాతగా ఉన్న కమల్ హాసన్ తన బిజీ షెడ్యూల్ కారణంగా ఇటీవల విరామం ప్రకటించారు. 'వరుస చిత్రాలతో తీరికలేనందువల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. 'బిగ్‌బాస్' షో ద్వారా మీ అందరి ఇళ్లకు రావడం గర్వంగా ఉంది. నాతో పాటు, ఈ షోపై మీరు చూపిన ప్రేమ, అభిమానానికి ధన్యవాదాలు. మీకెప్పటికీ రుణపడి ఉంటా. అంతేకాదు, మీ అభిమాన కంటెస్టెంట్‌లకు మీరందించిన మద్దతు వల్లే భారతీయ టెలివిజన్ షోలలో 'బిగ్‌బాస్ తమిళ్' ఉత్తమ రియాల్టీషోగా నిలిచింది' అని చెప్పారు.

# ప్రతి రైతు ఈ పంట తప్పనిసరి నమోదు చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి రంగాచారి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఈ పంట నమోదు ప్రక్రియ మొదలైంది ప్రతి రైతు కూడా తమ పొలంలో వేసిన ప్రతి పంటని రైతు సేవా కార్యాలయం సిబ్బందికి తెలియజేయాలి. వ్యవసాయ అధికారి రంగాచారి మాట్లాడుతూ ఈ పంట నమోదు చేయించుకోవడానికి రైతు తమ ఆధార్ కార్డు, భూమి పాస్బుక్ జిరాక్స్ వన్ బి, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ కార్డు - లింక్ పైన ఫోన్ నెంబర్ తో పాటు రైతులు ఏ సర్వే నంబర్ లో ఎంత విస్తీర్ణంలో వరి తదితర పంటలను సాగు చేస్తున్నారో నమోదు తప్పనిసరి. వ్యవసాయ కార్యాలయానికి రైతు సేవ కేంద్రం సిబ్బందికి అందజేయాలి. ఈ పంట నమోదు వల్ల ప్రభుత్వం నుండి వచ్చేటువంటి రైతు పథకాలు - నష్టపరిహారాలు అయినటువంటి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, క్రాప్ లోన్స్ , ధాన్యం కొనుగోలు ప్రకృతి వైప రీత్యాలు వలన కలిగే పంట నష్ట పరిహారం కొరకు రైతులు తప్పనిసరిగా తమ పొలంలో వేసినటువంటి పంటని ఈ పంటలో నమోదు చేయించుకోవాలి ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత రైతులు ఈ కేవైసీ కూడా చేయించుకోవాలి, రైతు తప్పనిసరి నమోదు చేసుకొని పక్షాన వారికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందే అవకాశం ఉండదన్నారు. ఈ నెల ఆఖరునాటికి నమోదు ప్రక్రియ పూర్తి కావాలని ఇప్పటికే రైతుల క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు పనిచేస్తున్నారని వివరించారు.

# పట్టణంలో వెల్లివిరిసిన శ్రావణ మాస శోభ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్నంలో ఈ నెల 16న శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ దేవి వ్రతాలు సందర్భంగా అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచేందుకు పెద్ద ఎత్తున మహిళలు పట్టణంలో బంగారం బట్టలు అమ్మవారి చిత్రపటాలు పువ్వులు కాయలు వివిధ రకాల పండ్లను కొనుగోలు చేసేందుకు బుధవారం తరలివచ్చారు. మహిళలకు పెద్ద ఎత్తున పట్టణంలో బంగారం వెండి వస్తువులను కొనుగోలు చేశారు. అలాగే అమ్మవారికి కొత్త చీరలను, పూజకు అమ్మవారి చిత్రపటాలను చామంతి తదితర రకాల పువ్వులను వివిధ రకాల పళ్ళను కొనుగోలు చేశారు. అమ్మవారి చిత్రపటాలు కొనేందుకు మహిళలు పోటీపడ్డారు. స్థానికమైన రోడ్డు బండి గాడి వీధి, చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ మహిళలతో కిక్కిరిసిపోయాయి. బట్టల దుకాణాలు వద్దా ట్రాఫిక్ స్తంభించిపోయి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు తమవతో బాధ్యతగా ట్రాఫిక్‌ను చక్కదిద్దారు. వస్తువులు ధరలన్నీ రెండు రోజుల్లోనూ ఆకాశాన్ని అంటాయి. ధరలు పెరిగినప్పటికీ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచేందుకు తమకు తోచిన విధంగా బంగారు వెండి వస్తువులు వస్త్రాలు పళ్ళు పువ్వులు వంటి అనేక దినుసులను అమ్మవారివి సమర్పించేందుకు కొనుగోలు చేశారు.

# ఎండాడ చెరువును, ట్రిబుల్ ఆర్ సెంటర్‌ను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పరిధిలోని నీటి కొలనులలో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టేందుకు డ్రోన్స్ స్ప్రేయింగ్ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని జివిఎంసి కమిషనర్ పి. సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన రెండవ జోన్ పరిధి లోని ఎండాడ చెరువులో దోమలు వృద్ధి చెందకుండా మలేరియా లార్వల్ ఆయిల్ (ఎం.ఎల్. ఆయిల్) ను డ్రోన్ల ద్వారా వెదజల్లే ప్రక్రియను, అలాగే సమీపంలో ఉన్న రెడ్యూస్ రిసైకిల్ రియూజ్ (ఆర్.ఆర్.ఆర్) సెంటర్ ను పరిశీలించారు.

ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపడం చేపట్టేందుకు డ్రోన్స్ స్ప్రేయింగ్ యంత్రాల సహకారం అవసరమని, నీటి కొలనులలో దోమలు లార్వల్ ను అరికట్టేందుకు డ్రోన్ల సహకారంతో స్ప్రేయింగ్ చేసేందుకు వీలుగా నగరంలో గల కిసాన్ డ్రోన్స్ స్ప్రేయింగ్ సర్వీస్ వారు తీసుకు వచ్చిన డ్రోన్స్ పనితీరును స్వయంగా పరిశీలించడమైనదన్నారు. ఈ డ్రోన్స్ ద్వారా నీటి కొలనులలోనే కాకుండా పిచికారీ చేయడానికి వీలులేని ప్రాంతాల్లో వీటి ద్వారా స్ప్రేయింగ్ చేయించి దోమల వృద్ధిని అరికట్టవచ్చునన్నారు.

ఎండాడ చెరువులో వర్షపు నీరు చేరేందుకు వీలుగా సమీపంలోనున్న కల్వర్ట్ లను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని, చెరువును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.

అనంతరం సమీపంలో ఉన్న ట్రిబుల్ ఆర్ సెంటర్‌ను పరిశీలించి ప్రజల వినియోగానికి, పిల్లల ఆటవస్తులకు పనికిరాని వస్తువులతో తయారుచేసిన బొమ్మలు మొదలైనవి ఉండే విధంగా నిర్వహణ చేపట్టాలని జోనల్ కమిషనర్ శైలజ వల్లి ను కమిషనర్ ఆదేశించారు.

ఎండాడ ట్రిబుల్ ఆర్ సెంటర్ ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలానికి రక్షణ గోడను వెంటనే నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఆ స్థలం వద్ద వున్న అనధికార బడ్డీలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళికా అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమీషనర్ డి.వి.రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎ.ఎం.ఒ.హెచ్. సురేష్, టి.పి.ఒ. విశ్వనాద్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో భారీ ఎత్తున హర్ ఘర్ తిరంగ ర్యాలీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిద్దామని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. ఈ నెల 2వ తేదీ నుంచి జరుగుతున్న హర్ ఘర్ తిరంగ ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి నెహ్రూ చౌక్ మీదుగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు హర్ ఘర్ తిరంగ ర్యాలీ జరిగింది. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై... హర్ ఘర్ తిరంగ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ త్రివర్ణ పతాకం చేత బట్టి ముందుకు సాగారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. విజయభాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఊపి హర్ ఘర్ తిరంగ ర్యాలీ ను ప్రారంభించారు. ఈ క్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి చిన్ని కృష్ణ, డి.ఎఫ్.ఓ. లక్ష్మణరావు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, డి.ఎస్. డబ్ల్యూ ఎస్. అధికారి మంజులవాణి ఇతర జిల్లా అధికారులు ర్యాలీగా సాగారు. అనంతరం నాలుగుహర్ ఘర్ తిరంగ ర్యాలీలో పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఉత్సాహంగా పాల్గొన్న యువత, అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు, సేవకులురోడ్ల జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ చేసి విద్యార్థులు, అధికారులు, క్రీడాకారులతో కలిసి తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన వారిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగాలు చేసిన సమర యోధులను ఎప్పుడు స్మరించుకోవాలన్నారు. వారి త్యాగాలను, సాహసాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా

# ఆగష్టు 22న సిఎండి కార్యాలయం వద్ద నిరసన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆగష్టు 13న విశాఖ స్టీల్‌ప్లాంట్ పోరాట పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. బిజెపి నాయకత్వంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ పట్ల మరింత కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నది. దీనికి నిరసనగా ఆగష్టు 22 వతేదీన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వద్ద సిఎండికి నిరసన తెలియజేయాలని, సెప్టెంబరులో రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకోలు చేయాలని కమిటీ పిలుపునిచ్చింది. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలో రాష్ట్ర ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పోరాట కమిటీ ఛైర్మెన్లు సిహెచ్ నరసింగరావు, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్లు విజ్ఞప్తి చేసారు.

ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోరాట కమిటీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర స్టీల్‌మంత్రి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసే ప్రశక్తే లేదని పూర్తి సామర్థ్యంతో పనిచేయించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కానీ గత నెలరోజుల నుంచి యాజమాన్యం మరింత దిగజారుడు చర్యలకు పూనుకున్నది. కేంద్ర స్టీల్ క్యాబినెట్ మంత్రి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు వచ్చిన తరువాత యాజమాన్యం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వ్యతిరేకంగానూ, కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా నాశనం చేయాలనే దుర్బిద్ధితో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. దీనిని ఎదుర్కోవడానికి పోరాటం కొనసాగించడం తప్ప మరోమార్గం లేదని కమిటీ భావించింది.

గత సంవత్సరం దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్లకు అత్యధిక లాభాలొచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విశాఖ స్టీల్‌ప్లాంట్ నేటి వరకు రూ?54,380 కోట్లు పన్నులు, డివిడెండ్లు రూపంలో చెల్లించింది. పూర్తిసామర్థ్యంతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నడిపించాలని మాత్రమే అన్ని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఏకైక ప్రధాన సమస్య అయిన సొంతగనులను గత 30 సంవత్సరాల నుండి సమకూర్చడం లేదు. దీనివలన ప్రతి సంవత్సరం మిగిలిన స్టీల్‌ప్లాంట్‌ల కంటే అదనంగా రూ?3వేల కోట్లు ఖర్చుచేస్తున్నది. అయినా సొంత లాభాలతో 73లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవడానికి పర్మినెంట్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లు కృషిచేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసివేసి ఉత్పత్తి 40శాతం తగ్గించడం వల్ల సుమారు 4వేల కోట్ల రూ.లు నష్టానికి నెట్టింది. ముడిఖనిజాన్ని రప్పించకుండా జాప్యం చేస్తున్నది. ప్రక్కనే ఉన్న గంగవరం పోర్టులో లక్ష టన్నులకు పైగా ఇనుప ఖనిజం నిల్వ ఉన్నా అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం గోడదాటి స్టీల్‌ప్లాంట్‌లోకి ముడిఖనిజాన్ని రానివ్వడం లేదు.

గత 5 సంవత్సరాల నుండి ఒక్క కార్మికుడిని కూడా విశాఖ స్టీల్ యాజమాన్యం కొత్తగా ఉద్యోగంలోకి తీసుకోలేదు. 5వేలకు పైగా కార్మికులు, ఆఫీసర్లు రిటైర్ట్ అయ్యారు. కాంట్రాక్ట్ కార్మికులలో 30శాతం మందిని, పర్మినెంట్ కార్మికులను వి.ఆర్.ఎస్ పేరుతో మరో 3వేల మందిని తొలగించాలని ప్రభుత్వం వ్యూహరచన చేసింది. వి.ఆర్.ఎస్ ఇవ్వడానికి రూ?1400కోట్లు కేటాయించారు. మరోవైపున ముడి ఇనుపఖనిజం కొనుగోలు చేయడానికి డబ్బులు లేవనే సాకుతో ఉత్పత్తి తగ్గిస్తున్నారు. ఉత్పత్తిని పెంచడానికి కార్మికులు కొత్తవారిని రిక్రూట్ చేసుకోవాలి. దానికి భిన్నంగా ప్రైవేట్ యాజమాన్యాలకు కావాల్సిన పద్ధతిలో ట్రిమ్మింగ్ చేస్తున్నారు. గత నెలరోజుల్లో కార్మికులకు, అధికారులకు ఉన్న అనేక హక్కులను, అధికారులకిచ్చే పిఆర్‌పిని, కార్మికులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను నిలిపివేయాలని నిర్ణయించారు. కాంట్రాక్ట్ కార్మికులలో 30శాతం మందిని తగ్గించాలని హెచ్.ఓ.డిలకు ఆదేశాలిచ్చారు. డైరెక్టర్ ఆపరేషన్ లేకుండా, ఉత్పత్తిని పెంచకుండా స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీయాలనే ఏకైక లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

దీనికి నిరసనగా ఆగష్టు 22న సిఎండి కార్యాలయం వద్ద కార్మికులు నిరసన తెలియజేస్తారు. సెప్టెంబరులో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే 'రాస్తారోకో'ను రాష్ట్ర ప్రజలంతా జయప్రదం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటకమిటీ రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేసి ఉత్పత్తి పూర్తిసామర్థ్యంతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నడపాలని కోరుతున్నాము.

ఈ ప్రెస్‌మీట్‌లో వి.శ్రీనివాసరావు, దాసరి సురేష్‌బాబు, పంచదార్ల తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రావణ మాసం' ముసుగులో స్వచ్ఛత లేని బంగారం అమ్మకాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 'శ్రావణ మాసం' ముసుగులో జిల్లాలో స్వచ్ఛత లేని బంగారం ఆభరణాల అమ్మకాలు జరుగుతున్నాయని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ఆరోపించారు. కొన్ని జ్యూయలరీ షాపులు ప్రకటించే రాయితీలు, లక్కీ డ్రా కూపన్‌ల వంటి ఆకర్షణీయ ప్రకటనల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, అనకాపల్లి మండల కన్స్యూమర్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 'శ్రావణ మాసం - బంగారం అమ్మకాల్లో మోసం' పై శనివారం జరిగిన మహిళా సదస్సులో వెంకటరమణ మాట్లాడారు. బంగారం స్వచ్ఛతపై భరోసా కోసం హాల్ మార్కింగ్ ఆభరణాలే కొనుగోలు చేయాలని, తిరిగి అమ్మేటపుడు కూడా అంతే విలువ పొందవచ్చన్నారు. వినియోగదారులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, బిల్లులో బంగారం స్వచ్ఛత, ధర, తూకం ఉండాలన్నారు. వినియోగదారుల బలహీనతలను ఆసరగా తీసుకుని తరుగు, మేకింగ్ ఛార్జీలు పేరుతో వినియోగదారులను మోసగిస్తున్న జ్యూయలరీ షాపుల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొంతమంది బంగారు వ్యాపారులు కేడీఎం (కాడ్మియా) స్వచ్ఛతకు గుర్తింపుగా ప్రచారం చేస్తుంటారని అది వాస్తవం కాదన్నారు. కాడ్మియం అనేది బంగారు ఆభరణం తయారీలో అతికించడానికి వినియోగించే లోహమన్నారు. హాల్ మార్కింగ్ కల్గిన ప్రతి ఆభరణానికీ ప్రత్యేక సార్వత్రిక సంఖ్య (హెచ్‌యుఐడీ) ఉంటుందన్నారు. దీనివల్ల ఎక్కడ తయారీ, ఎక్కడ విక్రయించారో కూడా సులభంగా తెలుసుకోవచ్చాన్నారు. స్వచ్ఛత నిర్ధారణకు బీఐఎస్ కేర్ యాప్ వినియోగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్ల బాపు నాయుడు కర్రి గంగాధర్ రావు దాడి ఈశ్వరరావు మల్ల సూరిబాబు. వృత్తి నైపుణ్య శిక్షకులు ప్రేమలత మౌనిక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మన స్వరాజ్యం ఆకలిరాజ్యం!

సహజ వనరుల సమాహారం... పేద నోటికి దొరకని ఆహారం.. కుహానా దేశభక్తుల బంగారు పంజరం నా దేశం..!

ఉన్న సంపదంతా కొందరి పరమై ఇంకొందరి వరమై పేదోడి నీరసం బలిసినోడు తిప్పే మీసం.. బక్కచిక్కినోడి ఆయాసం.. నా దేశం..!

గొప్పోళ్ళ పెళ్లి విందుల్లో వ్యర్థాహారం చెత్తకుండీలో అడుక్కునే బక్కచిక్కిన డొక్క డొక్కు బండిలో అన్నార్తుల..అర్థాకలి జీవుల ఉసురు పోసుకుంటున్న గత కీర్తి..ఒకనాటి దీప్తి.. నా దేశం..!

పుణ్యనదులు ప్రవహించే ఉత్తుంగ తరంగ.. గొంతులు ఎండిపోయే కన్నీటి గంగ నా దేశం..!

ఓటును కొనుక్కొని నా గౌరవాన్ని లొంగదీసే బ్రతుకును కృంగదీసే విశృంఖల వధ్యశిల నా దేశం...!

కష్టజీవి చెమటతో నిండే విశ్వకుబేరుల జలకాలాటల రుధిర కొలను నా దేశం..!

ఏడుకొండల వాడికే శఠగోపం పెట్టే.. వెంకన్న హుండీకే చిల్లులు పొడిచే రాబందుల జమానా నా దేశం.!

గుడినీ.. గుడిలో లింగాన్నీ మింగేసే.. బడిని రాబడి కేంద్రంగా మార్చేసే మేధోగణ ప్రాంగణం నాదేశం..!

బాల్యాన్ని మండబెట్టి నడిరోడ్డుపై ఆడతనాన్ని నగ్నదేహంతో పండబెట్టి బతుకులను చిద్రం చేసే ధనస్వామ్య చిరునామా నాదేశం..!

పచ్చని పొలాలు రియల్ ఎస్టేట్లుగా మారి కాచే చెట్లు ఎండిన మోడులై అందరికీ అన్నం పెట్టిన రైతే ఆకలితో అలమటించే బీడు అన్నదాతల వల్లకాడు నాదేశం..!

డెబ్బది ఆరు వత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో ఏమున్నది గర్వకారణం భరత జాతి సమస్తం నాడు పరపీడన పరాయణం నేడు పాలక పీడల పలాయనం కొందరు దుర్మార్గుల కబంధహస్తాల్లో చిక్కిన దీనాతిదీన నెలత.. నిత్య కలత..దీన చరిత నాదేశం..!

రాముడు నడిచిన.. పురాణ ప్రదేశం.. పాదుకలేలిన ధన్యదేశం.. సీత శోకవేదిక అశోకవనం.. ఈనాడు నా దేశం మొత్తం కన్నీటి వనమే.. నెత్తుటి వ్రణమే వేదభూమిలో ప్రతిఒక్కరిదీ వేదనా భూమికే..!!

**ఎలిశెట్టి సురేష్ కుమార్**
**జర్నలిస్ట్, 9948546286**

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ప్రభుత్వ ఎస్‌వీఎల్‌ఎన్ డిగ్రీ కళాశాలలో బుధవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ విష్ణు మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులచే మానవ హారం నిర్వహించబడి జాతీయ సమైక్యత పట్ల నిబద్ధత కలిగి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో అకడమిక్ సమన్వయకర్త డాక్టర్ బి సహదేవుడు,బి ప్రసాద్, న్యాయవిద్యా విభాగం, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.